ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మహబూబాబాద్
శనివారం 20 జనవరి 2024



23 నుంచి మిర్చి కొనుగోళ్లు ప్రారంభం

మహబూబాబాద్ అగ్రికల్చర్, జనవరి 19 : జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో మిర్చి కొనుగోళ్లు ఈనెల 23 నుంచి ప్రారంభమవుతాయని మార్కెట్ కార్యదర్శి శంషీర్ తెలిపారు. మానుకోట వ్యవసాయ మార్కెట్‌లో శుక్రవారం మిర్చి వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కొనుగోళ్లపై చర్చలు జరిపారు. మంగళవారం నుంచి కొనుగోళ్లు చేపడుతామని వ్యాపారులు తెలపడంతో దానికి అధికారులు అంగీకరించారు. మార్కెట్ చైర్మన్ విద్యాసాగర్, సూపర్‌వైజర్ రమేష్, ఏఎంఎస్ అరుణ్‌కుమార్, వ్యాపారులు జీకే ట్రేడర్స్ విజయ్, బాలాజీ కోల్డ్ స్టోరేజ్ సంజీవ్, వెంకటేశ్వర కోల్డ్‌స్టోరేజ్ గోవింద్, సల్వాది శ్రీనివాస్, కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.



టెక్నోజియాన్‌లో నగరానికి చెందిన పాఠశాల విద్యార్థి తయారు చేసిన ఎగ్జిబిట్ గురించి అడిగి తెలుసుకుంటున్న నిట్ విద్యార్థి

నిట్‌లో సాంకేతిక సంబురం

ఉత్సాహంగా మొదలైన టెక్నోజియాన్

- వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చిన ఇంజనీరింగ్ విద్యార్థులు
- 40కి పైగా ఈవెంట్ల నిర్వహణ
- క్యాంపస్‌లో సందడి చేస్తున్న మినీ భారతం
- కొత్త సాంకేతిక ఆవిష్కరణలకు ఊపిరి
- నేడు, రేపు కొనసాగనున్న వేడుకలు

7



టెక్నోజియాన్‌ను ప్రారంభిస్తున్న నిట్ కళాశాల రీసెర్చ్ కన్సల్టెన్సీ డీన్ వి.టి. సోమశేఖర్

నగరంలోని ప్రతిష్ఠాత్మక నిట్‌లో సాంకేతిక ఉత్సవం 'టెక్నోజియాన్-2024' శుక్రవారం సందడిగా మొదలైంది. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభాపాటవాలను వెలికితీయడంతో పాటు పరస్పరం తమ అభిప్రాయాలను, ఆలోచనలను పంచుకునేందుకు నిట్ ప్రతీ ఏటా 'టెక్నోజియాన్'ను నిర్వహిస్తోంది. ఈనెల 21 వరకు మూడు రోజుల పాటు జరిగే ఈ వేడుకలో 40కిపైగా ఈవెంట్లను ప్రదర్శిస్తారు. దేశంలోని వివిధ నిట్ కళాశాలల నుంచి వెయ్యి మందికిపైగా విద్యార్థులు ఈ ఈవెంట్లలో పాలుపంచుకోనున్నారు. ఈ సంవత్సరం ఇంజనీయస్ థీమ్‌తో నిర్వహిస్తున్నారు. ఈ వేడుకను శుక్రవారం ప్రఖ్యాత ఎరోస్పేస్, మిస్సైల్ సైంటిస్టు ప్రొఫెసర్ సుందర రాజన్ ప్రారంభించాల్సి ఉండగా, అనారోగ్య కారణాలతో హాజరుకాలేక పోయారు. దీంతో నిట్ రీసెర్చ్, కన్సల్టెన్సీ డీన్ ప్రొఫెసర్ వి.టి. సోమశేఖర్ టెక్నోజియాన్‌ను ప్రారంభించారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థులతో క్యాంపస్ అంతటా మినీ భారతం కళ్లకు కడుతోంది.

-ఆంధ్రజ్యోతి, హనుమకొండ/కాజీపేట



మానుకోట పట్టణంలో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మోడల్ మార్కెట్

నిర్మించారు.. వదిలేశారు..!

మానుకోటలో నిరుపయోగంగా ఇంటిగ్రేటెడ్ మోడల్ మార్కెట్

- రూ.4.50 కోట్లతో నిర్మాణం.. వ్యాపారులకు కేటాయించని అధికారులు
- అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారిన దుస్థితి
- రెండేళ్లకు పైగా గాంధీపార్కులోనే కూరగాయల షాపులు
- పట్టణంలో ఆరునెలల క్రితం ప్రారంభించిన కేటీఆర్
- అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి

మహబూబాబాద్ టౌన్, జనవరి 19 : ఇంటిగ్రేటెడ్ మోడల్ మార్కెట్ నిరూపయోగంగా మారింది. కోట్లాది రూపాయలు వెచ్చించి, నిర్మించినా ప్రయోజనం లేకుండాపోయింది. మానుకోట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ఈ మార్కెట్ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. మద్యం తాగడానికి మందుబాబులకు నిలయమైంది.

గత జూన్ 30న మార్కెట్ ప్రారంభం..

జిల్లా కేంద్రంలో రూ.4.50 కోట్లు నిధులతో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ మోడల్ మార్కెట్ నిర్మించగా.. నాటి మున్సిపల్ శాఖమంత్రి కేటీఆర్ చేతుల మీదుగా 2023 జూన్ 30వ తేదీన ప్రారంభించారు. మార్కెట్‌ను ఆరునెలల క్రితం ప్రారంభించినా.. కూరగాయల వ్యాపారులకు షాపులను కేటాయించలేదు. దానిచుట్టూ ప్రహరీ నిర్మించకపోవడం, లోనికి ప్రవేశించే మార్గంలో గేట్లు ఏర్పాటు చేయకపోవడంతో రక్షణ లేకుండా పోయింది. వివిధ పనుల నిమిత్తం ఆ ప్రాంతానికి వచ్చిన వారు అక్కడ సేద తీరుతూ.. చెత్తాచెదారాన్ని వేస్తున్నారు. అంతే కాకుండా రాత్రి వేళల్లో మందుబాబులు అందులో మద్యం సేవించి, ఖాళీ సీసాలను పడవేస్తోండడంతో మార్కెట్‌లో మద్యం బాటిళ్లు దర్శనమిస్తున్నాయి. బహిరంగ మలవిసర్జన కూడా చేస్తున్నారు. కోట్లాది రూపాయలను ఖర్చుచేసి నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మోడల్ మార్కెట్‌ను అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

రెండు ఎకరాల స్థలంలో నిర్మించినా..

కూరగాయలు, పండ్లు, వెజ్అండ్‌నాన్‌వెజ్ వ్యాపారస్థుల సౌకర్యార్థం, ప్రజలకు అన్ని ఒకేచోట అందుబాటులో ఉండే విధంగా మాజీ సీఎం కేసీఆర్ నియోజకవర్గం గజ్వేల్ తరహాలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ మోడల్ మార్కెట్‌ను గత బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసింది. అందుకు రూ.4.50 కోట్ల నిధులను మంజూరు చేసింది. సీఎం ఎస్డీఎఫ్ నిధుల నుంచి మరో రూ.కోటి అదనంగా కేటాయించారు. తొర్రూరు బస్టాండ్ సమీపంలో ఉన్న కూరగాయల మార్కెట్ స్థానంలో నిర్మించేందుకు అక్కడ వ్యాపారులను గాంధీపార్కులోకి మార్చారు. ఆ స్థలం సరిపోకపోవడంతో పక్కనే ఉన్నవ్యవసాయశాఖ కార్యాలయాన్ని అక్కడి నుంచి మార్చి మొత్తంగా రెండు ఎకరాల స్థలంలో మూడు బ్లాక్‌లతో అన్ని హంగులతో ఇంటిగ్రేటెడ్ మోడల్ మార్కెట్‌ను నిర్మించారు.

బ్లాక్-1 నాన్‌వెజ్ మార్కెట్ 39 షాపులు, రెండోబ్లాక్ వెజ్‌మార్కెట్ 38 షాపులు, మూడోబ్లాక్ ఫ్లవర్, ఫ్రూట్ మార్కెట్ 38 షాపులతో నిర్మించారు. ఇందులో బ్లాక్-1 నాన్‌వెజ్, బ్లాక్-2 వెజ్ మార్కెట్ నిర్మాణాలు పూర్తి కాగా, మూడోబ్లాక్ ఫ్రూట్స్ అండ్ ఫ్లవర్ మార్కెట్‌లో ఫినిషింగ్ వర్క్ మిగిలిపోయింది. సీఎం ఎస్డీఎఫ్ నిధులు రూ.కోటి మంజూరు కాకపోవడంతో మూడో బ్లాక్‌లోని పనులు అసంపూర్తిగానే మిగిలిపోయాయి.



మోడల్ మార్కెట్‌లో దర్శనమిస్తున్న మద్యం ఖాళీ బాటిళ్లు

మందుబాబులకు అడ్డాగా..

మహబూబాబాద్ జిల్లా కేంద్రం నడిబొడ్డున కోట్లాది రూపాయలు వెచ్చించి, నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మోడల్ మార్కెట్‌లో షాపులను కూరగాయల వ్యాపారులకు కేటాయించకపోవడంతో అది నిరుపయోగం మారింది. దాని చుట్టూ ప్రహరీ లేకుండా ఉండటం, గేట్లు కూడా లేకపోవడంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రైవేట్ వాహనాలను నిలుపుకుంటున్నారు. దీనికి తోడు రాత్రివేళల్లో మందుబాబులకు అడ్డాగా మారుతోంది. అందులో కనీసం లైట్లులేక చీకటిగా ఉండడంతో మద్యం ప్రియులు కూర్చుని యథేచ్ఛ మద్యం సేవిస్తూ, ఖాళీ బాటిళ్లను అక్కడే వదిలేయడంతో మోడల్ మార్కెట్‌లో ఖాళీ సీసాలు దర్శనమిస్తున్నాయి.

మార్కెట్‌లో చెత్తాచెదారం అందులో వేయడంతో అధ్వానంగా మారింది. నాన్‌వెజ్, వెజ్ మార్కెట్‌లోని షాపుల్లో ఏర్పాటు చేసిన వాష్‌బేషిన్‌లను ఎత్తుకెళ్లిపోతున్నారు. మార్కెట్ ఆవరణలో బహిరంగ మలవిసర్జన చేస్తున్నారు. మార్కెట్‌ను ప్రారంభించి ఆరు నెలలు గడిచినా ఎందుకు షాపులు కేటాయించలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రత్యేక చొరవ చూపి ఇంటిగ్రేటెడ్ మోడల్ మార్కెట్‌ను అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

రెండేళ్లకు పైగా గాంధీపార్కులో కూరగాయల మార్కెట్..

మానుకోట పట్టణంలో రెండెకరాల స్థలంలో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మోడల్ మార్కెట్‌ను కేటీఆర్ చేతుల మీదుగా ప్రారంభించి, ఆరునెలలు గడిచినప్పటికి ఇప్పటి వరకు షాపులు కేటాయించకపోవడంతో ఇంకా గాంధీపార్కులోనే కూరగాయాల మార్కెట్ కొనసాగుతోంది. రైల్వేస్టేషన్‌కు సమీపంలోని గాంధీపార్కు గతంలో వివిధ ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు బహిరంగ సభలు, సమావేశాలు నిర్వహించే వారు. అక్కడ దాదాపు రెండు సంవత్సరాలకు పైగానే కూరగాయల మార్కెట్‌ను నడపడంతో అక్కడ సమావేశాలు కూడా నిర్వహించుకోలేక పోతున్నారు. మరోపక్క ఉదయం వేళల్లో కూరగాయలకు వచ్చే వినియోగదారులతో అక్కడ స్థలం లేక ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడి, వాహనరాకపోకలకు ఇబ్బందికరంగా మారుతోంది.



వారం రోజుల్లో షాపులను కేటాయిస్తాం..

ప్రసన్నారాణి, మునిసిపల్ కమిషనర్, మానుకోట



మానుకోట పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ మోడల్ మార్కెట్‌లో కూరగాయల వ్యాపారులకు వారం రోజుల్లో షాపులను కేటాయిస్తాం. కూరగాయల మార్కెట్ షిఫ్టింగ్‌పై చర్చించాం. గతంలో మోడల్ మార్కెట్ నిర్మాణ క్రమంలో గాంధీపార్కుకు కూరగాయల మార్కెట్‌కు తరలించిన సమయంలో ఉన్న జాబితా ప్రకారం 64 మందికి త్వరలోనే షాపులను కేటాయించి, మోడల్ మార్కెట్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తాం.

ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటరు జాబితా సిద్ధం చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్

మహబూబాబాద్ టౌన్, జనవరి 19 : ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరీ రీవిజన్‌పై శుక్రవారం రెవెన్యూ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటుహక్కు కల్పించేందుకు ఫామ్-18 ద్వారా దరఖాస్తును స్వీకరిస్తున్నట్లు చెప్పారు. డిగ్రీ ఉత్తీర్ణత అయిన వారు 'ఆన్‌లైన్' లేదా 'ఆఫ్‌లైన్' ద్వారా అందించవచ్చని సూచించారు. రెవెన్యూ అధికారులు దరఖాస్తుదారుల ఇంటికి వెళ్లి, స్వయంగా పరిశీలన చేయాలని ఆధార్‌కార్డు లేకపోయినా ఫొటో తీసుకోవాలన్నారు. అలాగే ఏపిక్ కార్డునెంబరు కూడా దరఖాస్తులో నమోదు చేయాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటుహక్కు పొందేందుకు దరఖాస్తులు అందించేందుకు ఫిబ్రవరి 6న చివరి తేదీగా ప్రకటించారని తెలిపారు. ఓటుహక్కుపై అభ్యంతరాలను వచ్చేనెల 24వ తేదీ నుంచి మార్చి 14 వరకు తెలియజేయాలన్నారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ (ఎస్ఎస్ఆర్) ప్రత్యేక ఓటుహక్కు నమోదు కార్యక్రమం జనవరి 1వ తేదీ నాటికి 18 ఏళ్లు నిండిన వారు ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈనెల 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని వృద్ధ ఓటర్లను సన్మానించుకోవడం, నూతన యువ ఓటర్లకు ఏపిక్ కార్డులను అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మానుకోట, తొర్రూరు ఆర్డీవోలు అలివేలు, నర్సింహారావు పాల్గొన్నారు.

WANTED
Hema Motors Authorised Dealers for Hyundai Cars needs
Cashier : Knowledge in Tally is must Min. 2 to 3 Yrs. Exp.
Insurance Executives : Candidates with atleast 2-3 Yrs. Exp. only Apply.
Sale Executives : Any Graduates having Exp. Min. 1+ Yrs. in Sales (Freshers can also Apply)
Receptionist : Female Graduates with Good Communication Skills
Walk in Interview with Resume on 20th Jan. 2024 between 11 am to 1 pm
Hema Motors Pvt. Ltd.
Opp : Govt. ITI, Mulugu Road, Warangal.
Cell : 8008204442

mahindra LAST MILE MOBILITY **WANTED**
ప్రముఖ మహీంద్రా కమర్షియల్ వెహికిల్స్ 3 వీలర్స్ & 4 వీలర్స్ కొరకు వరంగల్ మరియు కరీంనగర్ షోరూంలలో పనిచేయుటకు ఈ క్రింది అభ్యర్థులు కావలెను.
★ మేనేజర్స్ : 2 (సంబంధిత రంగంలో కనీసం 7 సం॥ల అనుభవం) సాలరీ : 22,000/- to 25,000/-
★ టీం లీడర్స్ : 2 (సంబంధిత రంగంలో కనీసం 5 సం॥ల అనుభవం) సాలరీ : 17,000/- to 20,000/-
★ ఫీల్డ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ : 5 (సంబంధిత రంగంలో కనీసం 3 సం॥ల అనుభవం) సాలరీ : 13,000/- to 15,000/-
ఆకర్షణీయమైన ఇన్సెంటివ్స్ కూడా కలవు
ఆసక్తి గల వారు తమ పూర్తి బయోడెటాను ఈ క్రింది మెయిల్ ఐడి కి పంపగలరు
ANANDA AUTOMOTIVES
Khammam Bypass Road, Near Ursu Gutta, Warangal-506001
E-mail ID:gm@anandaautomotives.in

VAAGDEVI COLLEGE OF ENGINEERING
Autonomous & Accredited by NAAC with 'A' Grade
Approved by AICTE and Affiliated to JNTU Hyderabad
Khammam Road, Bollikunta, Khila Warangal, Warangal-506005
Contact: 9949084073, 8297346969, Email: recruitment@vaagdevi.edu.in
NOTIFICATION OF FACULTY RECRUITMENT
Professors, Associate Professors and Assistant Professors
In Civil, EEE, Mech, ECE, CSE, CSE(AI&ML), CSE (DS) Maths, Physics, Chemistry, English and MBA
Computer Operators, Programmers, Lab Assistants, Clerks and Incubation Centre-CEO
Eligibility & Pay Scale : As per AICTE
Interested candidates may submit their resumes along with copies of relevant certificates on or before 24.01.2024.
Interview dates will be informed.
Date : 19-01-2024 Sd/- Principal
www.vaagdevi.edu.in

మేడారంలో గిరిజన కళాకృత సమ్మేళనం

- టెక్స్‌టైల్ మంత్రిత్వ శాఖ డైరెక్టర్ అరుణ్‌కుమార్
- మ్యూజియం, హరిత హోటల్ సందర్శన



మ్యూజియం ఆవరణాన్ని పరిశీలిస్తున్న అరుణ్ కుమార్

మేడారం, జనవరి 19 : మేడారం మహాజాతరలో గిరిజన కళలు, హ్యాండ్లూమ్స్, హ్యాండీక్రాఫ్ట్స్ కళాకృత సమ్మేళనం నిర్వహించనున్నట్లు కేంద్ర టెక్స్‌టైల్స్ మంత్రిత్వశాఖ డెవలప్‌మెంట్ డైరెక్టర్ అరుణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మేడారం పర్యటనలో భాగంగా ఆదివాసీ మ్యూజియం, హరిత హోటల్‌ను ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా అరుణ్‌కుమార్ మాట్లాడుతూ.. కేంద్ర పర్యాటక, సాంస్కృతిక అభివృద్ధిశాఖ మంత్రి కిషన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఫిబ్రవరి 21 నుంచి నాలుగు రోజుల పాటు జరిగే సమ్మక్క సారలమ్మ మహాజాతరలో దేశవ్యాప్తంగా ఉన్న వివిధ రకాల గిరిజన కళలు, హ్యాండ్లూమ్స్, హ్యాండీ క్రాఫ్ట్స్ కళాకృత సమ్మేళనం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇందులో వివిధ రాష్ట్రాలకు చెందిన 20 మంది గిరిజన కళాకారులు గిరిజన కళలు, హ్యాండ్లూమ్స్, హ్యాండీక్రాఫ్ట్స్‌ను విక్రయించనున్నామన్నారు. అదేవిధంగా కేంద్ర టెక్స్‌టైల్స్ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో థీమ్ పెవిలియమ్ ఏర్పాటు చేస్తామన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న గిరిజన సంప్రదాయ సంస్కృతుల కళాఖండాలను ప్రదర్శిస్తామని పేర్కొన్నారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ.. మేడారం జాతరలో ఏర్పాటు చేయబోయే గిరిజన కళాకృత సమ్మేళనానికి అన్ని ఏర్పాట్లు చేపడుతామని తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే కళాకారుల కోసం సదుపాయాలు ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం వనదేవతల గద్దెలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, మేడారం దేవస్థానం నిర్వహణ అధికారి రాజేంద్రం, ఐటీడీఏ అసిస్టెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ వసంతరావు, డీపీవో వెంకయ్య, ఐటీడీఏ ఎస్‌ఓ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

పెండింగ్ దరఖాస్తుల పరిశీలన పూర్తి చేస్తాం

కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్



మహబూబాబాద్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : ఓటరు జాబితాలో పెండింగ్ దరఖాస్తుల పరిశీలన చేపట్టామని, దానిని త్వరితగతిన పూర్తి చేస్తామని కలెక్టర్అద్వైత్‌కుమార్ సింగ్ నివేదించారు. హైదరాబాద్ నుంచి చీఫ్ ఎలక్షన్ కమిషనర్ వికాస్‌రాజ్, ఎలక్షన్ కమిషనర్లు లోకేష్‌కుమార్, సర్ఫరాజుతో కలిసి ఓటరు జాబితాపై జిల్లా కలెక్టర్లతో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్‌ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నివేదిస్తూ పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని జిల్లాలో ఓటర్ల జాబితాలో పెండింగ్‌లో ఉన్న 4,336 దరఖాస్తులను తక్షణమే పరిశీలన చేపట్టి, పరిష్కరిస్తామన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శింపజేసి పరిష్కారం చూపుతామన్నారు. జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా పాఠశాలల్లో వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం వంటి పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తామన్నారు.

ఈ సందర్భంగా ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ మాట్లాడుతూ అత్యధికంగా ఓటుహక్కు ఉపయోగించుకున్న వృద్ధులను ఘనంగా సన్మానించుకోవాలని, యువ ఓటర్లకు ఏపిక్‌కార్డులు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, ఆర్డీవోలు అలివేలు, నర్సింహారావు, డీఆర్‌డీఏ పీడీ సన్యాసయ్య, డీపీవో హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణాలను పరిశుభ్రంగా ఉంచాలి..

పట్టణాలను పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ మునిసిపల్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖలకు మంజూరైన నిధులు, చేపట్టిన పనులను సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెత్తసేకరణ ప్రక్రియ నిరంతరంగా కొనసాగాలన్నారు. ప్రభుత్వం మంజూరు పనులను స్వయంగా పర్యవేక్షిస్తానని, అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించి పనితీరును తెలియజేయాలన్నారు. పూర్తయిన పనులపై నివేదిక అందించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లెనిన్‌వత్సవ్ టొప్పో, ఎం.డేవిడ్, ఆర్డీవోలు అలివేలు, నర్సింహారావు పాల్గొన్నారు.

నాకే ఆబ్సెంట్ వేస్తావా..? మీ అంతు చూస్తా..!

- జిల్లా వ్యవసాయ శాఖ అధికారిపై చేయి చేసుకున్న ఏడీఏ
- కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన డీఏవో విజయ్‌భాస్కర్

భూపాలపల్లి కలెక్టరేట్, జనవరి 19: నీ అంతు చూస్తా... నాకే ఆబ్సెంట్ వేస్తావా..? అంటూ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ్‌భాస్కర్‌పై ఏడీఏ శ్రీధర్ దాడికి దిగారు. మీరు జిల్లాలో ఎలా పనిచేస్తారో చూస్తానని డీఏవోను చెంపదెబ్బ కొట్టడంతో పాటు కార్యాలయంలోనే ఏడీఏ బెదిరింపులకు పాల్పడ్డాడు. జిల్లా వ్యవసాశాఖ అధికారి విజయ్‌భాస్కర్‌పై ఏడీఏ టెక్నికల్ శ్రీధర్ చేయి చేసుకోవడం భూపాలపల్లి జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. విధులకు సెలవు పెట్టకుండా గైర్హాజరు కాగా, ఆబ్సెంట్ వేయడంతో ఏడీఏ శ్రీధర్ వ్యవసాయ శాఖ జిల్లా అధికారి విజయ్‌భాస్కర్‌పై భూపాలపల్లిలోని వ్యవసాయ శాఖ జిల్లా కార్యాలయంలో శుక్రవారం దాడికి పాల్పడ్డారు. ఏడీఏ దాడిపై కలెక్టర్ భవేష్ మిశ్రాకు విన్నవించడంతో పాటు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విజయ్‌భాస్కర్ ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు బాధితుడు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ్‌భాస్కర్ వెల్లడించిన వివరాల ప్రకారం... ఈ నెల 17, 18 తేదీల్లో ఏడీఏ టెక్నికల్ శ్రీధర్ సెలవు పెట్టకుండా, ముందస్తు అనుమతి లేకుండా విధులకు హాజరుకాకపోవడంతో గైర్హాజర్ వేశాడు. దీంతో శుక్రవారం కార్యాలయానికి వచ్చిన శ్రీధర్.. తనకే ఆబ్సెంట్ వేస్తావా..? అని చెంపపై కొట్టి బెదిరించాడు. సిబ్బంది విధులకు హాజరు కాకపోతే ఆబ్సెంట్ వేసే అధికారం తనకు ఉందని, అందుకే గైర్హాజర్ వేశానని, ఏడీఏ శ్రీధర్‌పై చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ్‌భాస్కర్ ఉన్నతాధికారులను కోరారు.

Economy Classified Display COLOUR CLASSIFIED DISPLAY
ఆంధ్రజ్యోతి లో ప్రకటన ఇవ్వండి - అధిక ప్రచారం పొందండి
బ్లాక్ & వైట్ స్క్వేర్ సెం.మీ. Rs.170/-
ప్రతి మంగళవారం & శుక్రవారం కలర్ స్క్వేర్ సెం.మీ. మాత్రమే Rs.220/-
సింగిల్ మరియు డబుల్ కాలమ్స్ మాత్రమే..
వివరాలకు సంప్రదించగలరు
హన్మకొండ: 9985411677, 9985411676,
వరంగల్: 9985406150, 9985408173
జనగామ: 9866431354, మహబూబాబాద్: 9985418040
తొర్రూరు: 9985408003 జయశంకర్: 9985401232

పతంగులు తెచ్చిన తంటా

ఇద్దరిపై దాడి చేసిన యువకులు.. కేసు నమోదు

హనుమకొండ క్రైం, జనవరి 19: సంక్రాంతి పర్వదినం సందర్భంగా ఎగురవేసే పతంగుల పండగ ఘర్షణకు దారి తీసింది. ఒకరి గాలిపటాన్ని మరొకరు ఒకరు తెంపేయడంతో ఏర్పడిన గొడవ కొట్లాటకు దారి తీసింది. హనుమకొండ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హనుమకొండ రెడ్డికాలనీకి చెందిన చెన్నం నితిన్ సాయి ఈ నెల 16న తన ఇంటిపై గాలిపటం ఎగరేసుకుంటున్నాడు. ఇంటి సమీపంలో ఉన్న శివ, మింటూ, వీరస్వామి పతంగులు ఎగరేస్తున్నారు. ఈ క్రమంలో నితిన్ సాయి పతంగిని శివ, మింటూ, వీరస్వామిలు గాలిపటంతో కట్ చేశారు. విషయాన్ని నితిన్ సాయి తన తండ్రి శ్రీనివాస్‌కు చెప్పడంతో వారిని మందలించాడు. ఇది దృష్టిలో పెట్టుకున్న వారు ఇద్దరు శ్రీనివాస్, నితిన్ సాయిలపై పగ పెంచుకున్నారు. మరునాడు సాయంత్రం శ్రీనివాస్, నితిన్‌సాయిలు రెడ్డికాలనీలో వ్యక్తిగత పనిమీద వెళ్లి వస్తుండడంతో వారిని ముగ్గురు కలిసి అడ్డగించారు. నానా దుర్భాషలాడుతూ మీద పడి పిడి గుద్దులు గుద్దారు. దాడి చేసి చంపేస్తామని హెచ్చరించి వెళ్లిపోయారు. దీనిపై బాధితుడు శ్రీనివాస్ హనుమకొండ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

కేయూ ఫార్మసీ డీన్‌గా గాదె సమ్మయ్య

కేయూ క్యాంపస్, జనవరి 19: కేయూ ఫార్మసీ నూతన డీన్‌గా ప్రొఫెసర్ గాదె సమ్మయ్య నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ టి.శ్రీనివాసరావు ఉత్తర్వులు వెలువరించారు. బాధ్యతలు చేపట్టిన ప్రొఫెసర్ గాదె సమ్మయ్యను వర్సిటీ ప్రొఫెసర్లు పి.మల్లారెడ్డి, ఎస్.ప్రసాద్, కృష్ణవేణి, నాగరాజు, పరిశోధకులు, విద్యార్థులు పుష్పగుచ్ఛం అందచేసి అభినందనలు తెలిపారు.

కాజీపేటలో చోరీ, నగదు మాయం


కాజీపేట, జనవరి 19: కాజీపేట జూబ్లీమార్కెట్‌లో ఓఇంట్లో చోరీ జరిగింది. దుండగులు నగదును దోచుకెళ్లారు కాజీపేట పోలీసుల వివరాలు ప్రకారం.. కాజీపేట జూబ్లీ మార్కెట్‌లో నివాసం ఉంటున్న శ్రీనివాస్ కుటుంబసభ్యులతో కలిసి రెండు రోజుల కిందట ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్లారు. తిరిగి శుక్రవారం ఇంటికి వచ్చే సరికి ఇంటి తాళం పగలగొట్టి ఉంది. దుండగులు ఇంట్లో బీరువా తలుపులు తీసి అందులో ఉన్న నగదు రూ.2 లక్షల 48 వేలు దోచుకెళ్లారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

కాజీపేట, జనవరి 19: కాజీపేట రైల్వే స్టేషన్‌లో శుక్రవారం ఓ గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. కాజీపేట రైల్వే పోలీసుల వివరాల ప్రకారం.. కాజీపేట రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫామ్ 1లో శుక్రవారం పోలీసులు తనిఖీలు చేస్తుండగా ఓ గుర్తుతెలియని మృతదేహం లభించింది. మృతుడి వయస్సు 50 నుంచి 55 సంవత్సరాల మధ్య ఉంటుంది. ఎత్తు 5.5, ఎరుపు, తెలుపు గడ్డం. పొడువైన ముఖం, సిమెంట్ కలర్ ప్యాంట్, బ్రింజాల్ కలర్ ఫుల్ టీ షర్ట్ ధరించి ఉన్నాడు. మృతుడి జేబులో బాసర - రాజమండ్రి జనరల్ టికెట్ ఉంది. ఆనవాళ్ల బట్టి చూస్తే మృతుడు రాజమండ్రికి చెందిన వ్యక్తిగా పోలీసులు అనుమానిస్తున్నారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని ఎంజీఎంలో బద్రపర్చామని, ఆచూకీ తెలిసిన వారు కాజీపేట రైల్వే పోలీస్ స్టేషన్‌లో నైనా, 9866167291 లేదా 9440604320 కు సంప్రదించాలని రైల్వే పోలీసులు తెలిపారు.

పైపులైన్ గేట్ వాల్వ్ చోరీ

వేలేరు(ధర్మసాగర్), జనవరి 19: సాగునీటి పైపులైన్ గేట్ వాల్వ్‌ను గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడినట్టు ఎస్ఐ హరిత శుక్రవారం తెలిపారు. గుండ్లసాగర్ గ్రామం వద్ద పైపులైన్‌కు బిగించిన గేట్‌వాల్‌ను చోరీ చేశారు. దీని విలువ సుమారు రూ.25,000 వరకు ఉంటుందని పైపులైన్ ఇన్‌చార్జి గాదె రాజు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



PVR INOX: CYBERABAD INORBIT MALL - CYBERABAD | SUJANA FORUM PRISTAGE MALL - KPHB | ICON HI-TECH - MADHAPUR | NEXT GALLERIA MALL - PANJAGUTTA | IRRAM MANZIL | MUSARAMBAGH | CENTRAL MALL - PANJAGUTTA | ATRIUM MALL - GACHIBOWLI | GVK ONE - BANJARA HILLS | MP MALL - KACHIGUDA | GSM - MIYAPUR | SATTVA NECKLACE MALL - KAVADIGUDA |
Cinépolis: LULU MALL - KUKATPALLY | MANTRA MALL - ATTAPUR | CCPL - MALKAJGIRI | SUDHA - SHALIBANDA | DSL VIRTUE MALL - UPPAL
AMB CINEMAS GACHHIBOWLI
PRASADS MULTIPLEX NTR GARDENS
BALANAGAR | CHANDANAGAR
PLATINUM GACHHIBOWLI | AMEERPET
MOVIE MAX AMR MALL - MOULALI | TIVOLI SECUNDERABAD
PVR S2 CINEMAS (Warangal) | INOX ORCHID MALL (Gulbarga) INDRA CINEMAS SAPNA MALL (Bidar) MIRAJ CINEMAS (Raichur).


SANKRANTI KING నేడే చూడండి



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | డిఏస్ఎల్ మాల్ - ఉప్పల్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | సినీ ప్లానెట్ - కొంపల్లి
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఆర్.కె. - బంజారాహిల్స్ | ఏషియన్ రాధిక - కాప్రా
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
గలేరియా - పంజాగుట్ట | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
ఐకాన్ - హైటెక్‌సిటీ | మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | మిరాజ్ సినిమాస్ - చందానగర్
ప్రెస్టీజ్ మాల్ - గచ్చిబౌలి | లక్ష్మీనరసింహ - మియాపూర్
ఆట్రియమ్ - గచ్చిబౌలి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఎస్2 నోము - మల్లాపూర్ | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | మూవీటైమ్ - అమీర్‌పేట
ఎం.పి మాల్ - కాచిగూడ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
జిఎస్ఎమ్ - మదీనగూడ | టివోలి - సికింద్రాబాద్
నెక్లెస్ సత్వ - కవాడిగూడ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మంజీరామాల్ - కూకట్‌పల్లి | షా షహెన్‌షా - చింతల్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
మంత్రామాల్ - అత్తాపూర్ | మూవీమ్యాక్స్ - మౌలాలి
సుధా - శాలిబండ | జె.పి.సినిమాస్ - చందానగర్

BLOCKBUSTER విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
విశ్వనాథ్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
భ్రమరాంబ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
కోణార్క్ 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | డిఏస్ఎల్ మాల్ - ఉప్పల్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | సినీ ప్లానెట్ - కొంపల్లి
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఆర్.కె. - బంజారాహిల్స్ | ఏషియన్ రాధిక - కాప్రా
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
గలేరియా - పంజాగుట్ట | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
ఐకాన్ - హైటెక్‌సిటీ | మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | మిరాజ్ సినిమాస్ - చందానగర్
ప్రెస్టీజ్ మాల్ - గచ్చిబౌలి | లక్ష్మీనరసింహ - మియాపూర్
ఆట్రియమ్ - గచ్చిబౌలి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఎస్2 నోము - మల్లాపూర్ | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | మూవీటైమ్ - అమీర్‌పేట
ఎం.పి మాల్ - కాచిగూడ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
జిఎస్ఎమ్ - మదీనగూడ | టివోలి - సికింద్రాబాద్
నెక్లెస్ సత్వ - కవాడిగూడ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మంజీరామాల్ - కూకట్‌పల్లి | షా షహెన్‌షా - చింతల్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
మంత్రామాల్ - అత్తాపూర్ | మూవీమ్యాక్స్ - మౌలాలి
సుధా - శాలిబండ | జె.పి.సినిమాస్ - చందానగర్


ACTION PACKED EMOTIONAL ENTERTAINER నేడే చూడండి



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | డిఏస్ఎల్ మాల్ - ఉప్పల్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | సినీ ప్లానెట్ - కొంపల్లి
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఆర్.కె. - బంజారాహిల్స్ | ఏషియన్ రాధిక - కాప్రా
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
గలేరియా - పంజాగుట్ట | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
ఐకాన్ - హైటెక్‌సిటీ | మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | మిరాజ్ సినిమాస్ - చందానగర్
ప్రెస్టీజ్ మాల్ - గచ్చిబౌలి | లక్ష్మీనరసింహ - మియాపూర్
ఆట్రియమ్ - గచ్చిబౌలి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఎస్2 నోము - మల్లాపూర్ | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | మూవీటైమ్ - అమీర్‌పేట
ఎం.పి మాల్ - కాచిగూడ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
జిఎస్ఎమ్ - మదీనగూడ | టివోలి - సికింద్రాబాద్
నెక్లెస్ సత్వ - కవాడిగూడ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మంజీరామాల్ - కూకట్‌పల్లి | షా షహెన్‌షా - చింతల్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
మంత్రామాల్ - అత్తాపూర్ | మూవీమ్యాక్స్ - మౌలాలి
సుధా - శాలిబండ | జె.పి.సినిమాస్ - చందానగర్

రిపబ్లిక్ డే శుభాకాంక్షలతో...
ఈనెల 26న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | ఏసియన్ సత్యం - అమీర్‌పేట్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్

సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | జిఎస్ఎమ్ - మదీనగూడ | మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | నెక్లెస్ సత్వ - కవాడిగూడ | మిరాజ్ సినిమాస్ - బాలానగర్
ఆర్.కె. - బంజారాహిల్స్ | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | మిరాజ్ సినిమాస్ - చందానగర్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | మంజీరామాల్ - కూకట్‌పల్లి | లక్ష్మీనరసింహ - మియాపూర్
గలేరియా - పంజాగుట్ట | సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఐకాన్ - హైటెక్‌సిటీ | మంత్రామాల్ - అత్తాపూర్ | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
పివిఆర్ - ఎర్రమంజిల్ | సుధా - శాలిబండ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
పివిఆర్ - ముసారాంబాగ్ | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | మూవీటైమ్ - అమీర్‌పేట
ప్రెస్టీజ్ మాల్ - గచ్చిబౌలి | సినీ ప్లానెట్ - కొంపల్లి | టివోలి - సికింద్రాబాద్
ఆట్రియమ్ - గచ్చిబౌలి | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ఎస్2 నోము - మల్లాపూర్ | ఏషియన్ రాధిక - కాప్రా | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ | షా షహెన్‌షా - చింతల్
ఎం.పి మాల్ - కాచిగూడ | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి | మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్
మరియు మీ అభిమాన థియేటర్లలో
GLOBAL CINEMAS LLP

నేడే బ్రహ్మాండమైన విడుదల



సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.00 PM | నెక్లెస్ సత్వ - కవాడిగూడ 10.30 AM
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.05 PM | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 1.05 PM
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.50 PM | సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.30 AM
గలేరియా - పంజాగుట్ట 1.45 PM | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 12.00 PM
పివిఆర్ - ఎర్రమంజిల్ 10.45 PM | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.25 PM
పివిఆర్ - ముసారాంబాగ్ 7.40 PM | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.50 AM
ఎస్2 నోము - మల్లాపూర్ 3.20 PM | మిరాజ్ సినిమాస్ - చందానగర్ 10.30 PM
జిఎస్ఎమ్ - మదీనగూడ 4.05 PM | జెపి సినిమాస్ - చందానగర్ 1.15 PM
PVR ఎస్2 - వరంగల్ | PVR వేణుమాల్ - నిజామాబాద్ | PVR జీవన్‌రెడ్డి మాల్ - ఆర్మూర్
SRI PR MOVIES THRO PVR CINEMAS

రిపబ్లిక్ డే శుభాకాంక్షలతో...
ఈనెల 26న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ | ఐకాన్ - హైటెక్‌సిటీ | జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | పివిఆర్ - ఎర్రమంజిల్ | జిఎస్ఎమ్ - మదీనగూడ
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | పివిఆర్ - ముసారాంబాగ్ | సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
ఆర్.కె. - బంజారాహిల్స్ | ప్రెస్టీజ్ మాల్ - గచ్చిబౌలి | సినీ ప్లానెట్ - కొంపల్లి
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | ఆట్రియమ్ - గచ్చిబౌలి | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
గలేరియా - పంజాగుట్ట | ఎస్2 నోము - మల్లాపూర్ | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
PVR ఎస్2 - వరంగల్ | వేణు మాల్ 70 - నిజామాబాద్ | మరియు మీ అభిమాన థియేటర్లలో
SKML MOTION PICTURES (GANESH BHARI) 9296509333



సప్తగిరి 70 - ఆర్‌టిసి క్రాస్‌రోడ్స్ | సంధ్య 70 - ఆర్‌టిసి క్రాస్‌రోడ్స్ | మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి | రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ | భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల | కుమార్ 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్ | రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్
రామకృష్ణ 35ఎంఎం ఎ/సి - ఆబిడ్స్ | శ్రీలక్ష్మి 70 - కర్మన్‌ఘాట్ | జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం | అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్
అంజలి ఎ/సి - సికింద్రాబాద్ | ఈశ్వర్ 70 - అత్తాపూర్ | శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ | యాదగిరి 70 ఎ/సి - సంతోష్‌నగర్
సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం | శివశక్తి 70 ఎంఎం - కాప్రా | తాళ్కూరి 70 - ఇసిఐఎల్ | లక్ష్మి 70 ఎంఎం - శంషాబాద్
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ | శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి | BR హైటెక్ - మాదాపూర్ | స్వప్న 70 ఎంఎం - కాటేదాన్
ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ | శ్రీరమణ గోల్డ్ - అంబర్‌పేట్ | విమల్ 70 ఎ/సి - బాలానగర్ | ఆరాధన 70 - తార్నాక
VLS శ్రీదేవి 70 - చిలకలగూడ

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | ఆట్రియమ్ - గచ్చిబౌలి | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | ఎస్2 నోము - మల్లాపూర్ | ఏసియన్ సత్యం - అమీర్‌పేట్ | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | సినీ ప్లానెట్ - కొంపల్లి | మూవీటైమ్ - అమీర్‌పేట
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | ఎం.పి మాల్ - కాచిగూడ | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఆర్.కె. - బంజారాహిల్స్ | జిఎస్ఎమ్ - మదీనగూడ | ఏషియన్ రాధిక - కాప్రా | టివోలి - సికింద్రాబాద్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | నెక్లెస్ సత్వ - కవాడిగూడ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
గలేరియా - పంజాగుట్ట | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ | మంజీరామాల్ - కూకట్‌పల్లి | మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ | షా షహెన్‌షా - చింతల్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | మిరాజ్ సినిమాస్ - బాలానగర్ | లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | మంత్రామాల్ - అత్తాపూర్ | మిరాజ్ సినిమాస్ - చందానగర్ | మూవీమ్యాక్స్ - మౌలాలి
ప్రెస్టీజ్ మాల్ - గచ్చిబౌలి | సుధా - శాలిబండ | లక్ష్మీనరసింహ - మియాపూర్ | జె.పి.సినిమాస్ - చందానగర్



జంపన్నవాగు వద్ద పారిశుధ్య పనులు పరిశీలిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

పారిశుధ్యం పనుల పరిశీలన

మేడారంలో పర్యటించిన ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి

మేడారం, జనవరి 19: తాడ్వాయి మండలం మేడారంలో పారిశుధ్యం పనులను ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం తిరిగి పరిశీలించారు. జంపన్నవాగు, చిలుకలగుట్ట, ఆర్టీసీ బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పరిశీలించి మాట్లాడారు. ముందస్తుగా వస్తున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఎప్పటికప్పుడు వెంటవెంటనే పారిశుధ్యం పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మహాజాతరకు సమయం దగ్గరపడుతున్నందు ముందస్తు మొక్కులు చెల్లించే భక్తుల సంఖ్య పెరుగుతోందని అన్నారు. జంపన్నవాగులో భక్తులు పుణ్యస్నానాలు చేస్తుంటారు కాబట్టి.. ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. భక్తులకు మరుగుదొడ్లు, మూత్రశాలలు అందుబాటులో ఉండాలన్నారు. సౌకర్యాల వద్ద సిబ్బందిని నియమించాలని డీపీవో వెంకయ్యను ఆదేశించారు.

అనంతరం టీటీడీ కల్యాణ మండపంలోని మీడియా పాయింట్ పరిశీలించారు. సమ్మక్క సారలమ్మల కీర్తిప్రతిష్ఠలు దేశ నలుమూలలా తెలియజేయడంలో మీడియా కీలకపాత్ర పోషిస్తోందన్నారు. జాతర కవరేజ్ చేయడానికి వచ్చే జర్నలిస్టులకు సదుపాయాలు, సౌకర్యాలు మేరుగా కల్పించాలని, భవనంలో చేయవల్సిన మరమ్మతులను వెంటనే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ అఫీసర్ వసంతరావు, ఎస్వో రాజ్‌కుమార్, గ్రామ పంచాయతీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ముందస్తు మొక్కుల జోరు

వనదేవతల సన్నిధికి 30వేలకు పైగా తరలివచ్చిన భక్తులు



మేడారం, జనవరి 19: ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం వనదేవతలు సమ్మక్క సారలమ్మలను దర్శించుకోవడానికి భక్తులు శుక్రవారం 30వేల మందికిపైగా భక్తులు మేడారం తరలివచ్చారు. ఫిబ్రవరి 21 నుంచి నాలుగు రోజుల పాటు ఆదివాసీ దేవతలకు మహాజాతర ఘనంగా జరగనుంది. ఈ నేపథ్యంలో వివిధ దూరప్రాంతాలకు చెందిన భక్తులు కుటుంబ సమేతంగా మేడారం చేరుకొని తల్లుల గద్దెలకు ముందస్తు మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఈ క్రమంలో మేడారం వచ్చిన భక్తులు ముందుగా జంపన్నవాగు పుణ్యస్నానాలు ఆచరించారు. కల్యాణకట్టల్లో తలనీలాలు సమర్పించారు. అనంతరం సమ్మక్క సారలమ్మ పగిడిద్దరాజు గోవిందరాజుల గద్దెలను దర్శించుకున్నారు. పూలు పండ్లు పసుపు కుంకుమ చీరె సారె కొబ్బరికాయలు బెల్లం(బంగారం) సమర్పించుకొని పూజాలు చేశారు. చల్లగా చూడాలని మొక్కుకున్నారు. సుమారు 30వేల మందికి పైగా భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నారని మేడారం ఎగ్జిక్యూటివ్ అధికారి రాజేంద్రం తెలిపారు.



వనదేవతలను దర్శించుకుంటున్న భక్తులు

రేపే కొమురవెల్లి మల్లన్న పట్నంవారం

● మల్లన్న బ్రహ్మోత్సవాల్లో ప్రధానఘట్టం ● మూడునెలల జానపదుల జాతరకు అంకురార్పణ





చేర్యాల, జనవరి19: కొమురవెల్లి మల్లన్న ఆలయం పట్నంవారానికి సిద్ధమైంది. ఏడో తేదీన నిర్వహించిన స్వామివారి కల్యాణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం కాగా, ఆదివారం నిర్వహించనున్న పట్నంవారంతో మూడునెలల జాతరకు అంకురార్పణ పడనున్నది. ప్రతీ ఆదివారం 12 వారాల పాటు జానపదుల జాతర సాగనుంది. శివసత్తుల సిగాలు, పోతురాజుల విన్యాసాలు, డప్పుచప్పుళ్ల దరువుతో విజయాచల గుట్టలు మార్మోగనున్నాయి.

పట్నంవారం అంటే..

సంక్రాంతి పర్వదినం తరువాత వచ్చే మొదటి ఆదివారాన్ని పట్నంవారంగా పిలుస్తుండటం అనాదిగా వస్తోంది. మల్లన్న యాదవుల ఆడబిడ్డ అయిన మేడలాదేవిని వివాహమాడిన నేపథ్యంలో యాదవులకు ఈ వారం అత్యంత ప్రీతికరం. హైదరాబాద్‌కు చెందిన యాదవ భక్తులు శనివారం ఇంటిల్లిపాదిగా కొమురవెల్లికి చేరుకుంటారు. కాళ్లు, చేతులు శుభ్రం చేసుకోకుండానే స్వామివారిని నేరుగా ధూళి దర్శనం చేసుకుంటారు. ఆదివారం తెల్లవారుజామునే తలనీలాలు అందించి పుణ్యస్నానమాచరిస్తారు. స్థానికంగా కూరగాయలు, మట్టికుండలు కొనుగోలు చేసి భక్తిప్రపత్తులతో బోనం తయారుచేస్తారు. సంప్రదాయబద్ధంగా మల్లన్నకు బెల్లంపాయసంతో బోనం నివేదిస్తారు. పట్నం వేసి సహపంక్తి భోజనం చేస్తారు. స్వామివారిని దర్శించుకుని ఒడిబియ్యాలు సమర్పిస్తారు. అలాగే స్వామివారి తోబుట్టువు అయిన ఎల్లమ్మ దేవతకు బోనాలు చేసి నివేదిస్తారు. మరుసటి సోమవారం రోజున హైదరాబాద్‌కు చెందిన యాదవపూజారుల సంఘం ఆధ్వర్యంలో పెద్దపట్నం వేసి అగ్నిగుండాలను దాటుతారు. మల్లన్నను ఇతరుల రూపంలో భావించి వంటినిండా పసుపు ధరించి స్వామివారి ఆవాహనంతో అగ్నిగుండాల్లో చిందేసి తన్మయత్వం చెందుతారు. తరువాత వచ్చే ఆదివారాన్ని లష్కర్‌వారంగా పిలుస్తారు.

ఈ యేడు 12 వారాల జాతర

గతంలో మల్లన్న ఆలయంలో కేవలం మూడు నెలల కాలంలో ఏడు వారాల్లోనే జాతర కొనసాగేది. దీంతో సత్తేటి వారాల జాతర అని పిలిచేవారు. అప్పట్లో భక్తుల రద్దీ అంత ఎక్కువగా లేకపోవడంతో మూడు నెలలు మాత్రమే ఆలయం తెరిచి ఉండేదని, మిగతా రోజుల్లో మూసి ఉండేదని పెద్దలు చెబుతుంటారు. కాలక్రమేణా ఏయేటికాయేడు భక్తుల రాక అధికమవుతుండటంతో జాతర సమయంతో పాటు సాధారణ రోజుల్లోనూ ఆలయం రద్దీగా మారుతోంది. తిథుల ఆధారంగా బ్రహ్మోత్సవాలు కొనసాగనున్న నేపథ్యంలో ఒక్కోయేటా వారాల సంఖ్య పెరగడం, తగ్గడం జరుగుతూ వస్తోంది. ఈ క్రమంలో ఈసారి 12 వారాలపాటు జాతర సాగనుంది.

21-01-2024 మొదటి వారం (పట్నంవారం)
28-01-2024 రెండో వారం (లష్కర్‌వారం)
04-02-2024 మూడోవారం
11-02-2024 నాలుగోవారం
18-02-2024 ఐదోవారం
25-02-2024 ఆరోవారం
03-03-2024 ఏడోవారం
08-03-2024 మహాశివరాత్రి
10-03-2024 ఎనిమిదో వారం
17-03-2024 తొమ్మిదో వారం
24-03-2024 పదోవారం
31-03-2024 పదకొండోవారం
07-04-2024 పన్నెండోవారం
(అగ్నిగుండాలతో సమాప్తం)

భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు

బాలాజీశర్మ, ఆలయ ఈవో



పట్నంవారంతో పాటు జాతర మూడునెలల కాలంలో మల్లన్న ఆలయానికి తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేపట్టాం. భక్తులకు త్వరితగతిన దర్శనం కలిగించడంతో పాటు అందరికీ ప్రసాదం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నాం. తాగునీటి వసతి కల్పించడంతో పాటు విద్యుత్ ఏర్పాట్లు చేపట్టాం. ఆలయ పరిసరాలతో పాటు పార్కింగ్ ప్రదేశాల్లో పారిశుధ్య చర్యలు నిరంతరం నిర్వహించేందుకు సిబ్బందికి సూచనలు చేశాం. భక్తులకు భద్రత కోసం పోలీసు అధికారులతో సమన్వయం చేసుకుంటున్నాం. రాజగోపుర ఆవరణలో కంట్రోల్‌రూం ఏర్పాటుకు చర్యలు తీసుకున్నాం.

పార్లమెంట్ ఎన్నికలకు సీపీఐ సన్నద్ధం

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు శ్రీనివాస్‌రావు

సుబేదారి, జనవరి 19: రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సీపీఐ పార్టీ సన్నద్ధమవుతోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తక్కెళ్లపల్లి శ్రీనివాస్‌రావు తెలిపారు. బాలసముద్రంలోని సీపీఐ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో శ్రీనివాస్‌రావు మాట్లాడారు. జాతీయస్థాయిలో ఏర్పడిన ఇండియా కూటమిలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో సీపీఐ ఒక స్థానం కోరుతోందని, అందులో వరంగల్ పార్లమెంట్ స్థానాన్ని కోరుతున్నామన్నారు. ఈ క్రమంలో సీపీఐ పార్టీ వరంగల్ పార్లమెంట్ సమావేశం ఆదివారం ఉదయం 11 గంటలకు నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్‌లో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హాజరవుతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, నాయకులు తోట భిక్షపతి, మద్దెల ఎల్లేష్, ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మీ, ఉట్కూరి రాములు, కర్రె లక్ష్మణ్, మునిగాల భిక్షపతి, కొట్టెపాక రవి, మాలోతు శంకర్, రాసమల్ల దీనా, రమేష్‌తో పాటు పెద్ద సంఖ్యలో సీపీఐ కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్‌రావు

ల్యాప్‌ట్యాప్ చోరీ

హనుమకొండ క్రైం, జనవరి 19: హనుమకొండ రాజాజీనగర్‌లోని ముక్తా బాయ్స్ హాస్టల్‌లో ఓ యువకుడి ల్యాప్‌ట్యాప్ చోరీ జరిగింది. హనుమకొండ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడ జిల్లా ఫిష్‌మార్కెట్‌కు చెందిన తడకమల్ల వెంకటసుబ్బారావు హనుమకొండలో ఓ ప్రవేటు కంపెనీలో సేల్స్‌మెన్‌గా ఉద్యోగం చేస్తున్నాడు. రాజాజీనగర్‌లో ముక్తా బాయ్స్ హాస్టల్‌లో ఉంటూ ఉద్యోగం చేస్తున్నాడు. ఈ క్రమంలో గురువారం తన హాస్టల్ గదితో ఉన్న ల్యాప్‌ట్యాప్ కనిపించకుండా పోయింది. హాస్టల్‌లో ఎంత వెతికినా, ఎంతమందిని అడిగినా ప్రయోజనం లేకుండా పోయింది. దీంతో హనుమకొండ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

దరఖాస్తుల ఆహ్వానం


హనుమకొండ రూరల్, జనవరి 19: తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రతిభా కళాశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్ ప్రథమ సంవత్సరంలో చేరేందుకు ఫిబ్రవరి 5వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని హనుమకొండ పెద్దమ్మగడ్డలోని గిరిజన గురుకుల ప్రతిభా (బాలికల) కళాశాల ప్రిన్సిపాల్ నందమూరి పద్మిని ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం పదోతరగతి చదువుతున్న విద్యార్థులు www.tgtwgurukulam.telangana.gov.in, http://ttwreiscoe.cgg.gov.in ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు సెల్‌నెంబర్ 9121174434లో సంప్రదించాలని సూచించారు.

నేడు, రేపు ఓటరు నమోదుపై ప్రత్యేక శిబిరాలు

హనుమకొండ రూరల్, జనవరి 19: ఫొటో ఓటరు జాబితా రూపకల్పనలో భాగంగా నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితాలో సవరణలు, మార్పులు, తొలగింపుల కోసం భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ నెల 20, 21 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు, సవరణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. 18 యేళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ వివరాలు నమోదు చేసుకునే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఎలాంటి పొరపాట్లు, అవకతవకలు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు బూత్‌స్థాయి అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమన్వయంతో పనిచేయాలన్నారు. సంబంధిత దరఖాస్తులు బూత్‌స్థాయి అధికారుల వద్ద అందుబాటులో ఉంటాయని తెలిపారు.

పారా మెడికల్ కోర్సులకు కౌన్సెలింగ్

హనుమకొండ అర్బన్, జనవరి 19: తెలంగాణ రాష్ట్ర పారా మెడికల్ బోర్డు ఉత్తర్వుల ప్రకారం వివిధ డిప్లొమా పారా మెడికల్ కోర్సులకు రెండో విడత, మాపప్ రౌండ్ కౌన్సెలింగ్‌ను ఈ నెల 23న నిర్వహిస్తున్నట్లు కాకతీయ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.మోహన్‌దాస్ తెలిపారు. కాకతీయ వైద్య కళాశాల ఆడిటోరియంలో ఉదయం 8.30 గంటలకు ఈ కౌన్సెలింగ్ ప్రారంభం అవుతుందని, గత కౌన్సెలింగ్‌లో సీట్లు పొందిన అభ్యర్థులు కూడా అర్హులేనని పేర్కొన్నారు. ఆసక్తి గల విద్యార్థులు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని కోరారు. వివిధ రకాల పారా మెడికల్ కోర్సుల్లో 94 సీట్లు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు.



నేడు నగరంలో విద్యుత్ ఉండని ప్రాంతాలు

నయీంనగర్, జనవరి 19: ఎన్‌పీడీసీఎల్ హనుమకొండ డివిజన్ 11కేవీ మెయింటెనెన్స్‌లో భాగంగా ఆర్ఈసీ సబ్‌స్టేషన్ పరిధిలోని రెవెన్యూకాలనీ, ప్రగతినగర్, నాగేంద్రనగర్ ప్రాంతాలలో శనివారం ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నారు. అదేవిధంగా సోమిడి గ్రామం, విద్యానగర్, సెయింట్ ఆన్స్ స్కూల్ ఏరియా, మార్కెట్ ఏరియా ప్రాంతాలలో ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, అడ్వకేట్స్ కాలనీ-2, హంటర్‌రోడ్డు, వరంగల్ పబ్లిక్ స్కూల్ ఏరియా ప్రాంతాలలో ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, స్నేహనగర్, రాఘవేంద్రనగర్, ఎన్‌జీవోస్ కాలనీ రోడ్, శ్రీనగర్‌కాలనీ ప్రాంతాల్లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, యాదవనగర్, క్రిష్ణ కాలనీ, దుర్గాకాలనీ, గౌతమినగర్, రెడ్డికాలనీ, పెట్రోల్ స్టేషన్, క్రాంతి బార్, పద్మశాలి భవన్ రాయపురవాడ ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, హనుమాన్‌నగర్ డబ్బాల్, నగరవీధి ప్రాంతాల్లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నారు. ఈ మేరకు హనుమకొండ డివిజన్ ఇంజనీర్ ఎలక్ట్రికల్, ఆపరేషన్స్ జి.సాంబరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

అలాగే ఎన్‌పీడీసీఎల్ వరంగల్ డివిజన్ 11కేవీ మెయింటెనెన్స్‌లో భాగంగా జీఆర్ గుట్ట సబ్‌స్టేషన్ పరిధిలోని జీఆర్ గుట్ట, గిర్మాజిపేట, గ్రెయిన్ మార్కెట్, జేపీఎన్ రోడ్, లక్ష్మీపురం, మండిబజార్, చార్‌బౌళి ప్రాంతాల్లో శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నారు. అదేవిధంగా ఎస్ఆర్‌టీ కాలనీ, టీఆర్‌టీ కాలనీ, అబ్బనికుంట, యాకుబ్‌పూర్, ఈఎస్‌ఐ ఆస్పత్రి, జాన్‌పీర్లు, గొర్రెకుంట ఎక్స్‌రోడ్, నర్సంపేట రోడ్ ఏరియా ప్రాంతాల్లో ఉదయం 8 గంటల నుంచి మధ్నాహ్నం 12.30 గంటల వరకు, శంభునిపల్లి, ధర్మారం రోడ్ ప్రాంతాల్లో ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు, కీర్తినగర్, గరీభ్‌నగర్, గొర్రెకుంట గ్రామం ప్రాంతాల్లో ఉదయం 8 గంటల నుంచి 12 గంటలవరకు, కరీమాబాద్ రోడ్, శాంతి నగర్, రామాలయం, లక్ష్మీనగర్ ప్రాంతాల్లో ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు, రంగశాయిపేట, మహంకాళి ఆలయం, హంస బేకరీ, కుమ్మరివాడ ప్రాంతాల్లో ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు, బెస్తం చెరువు, నక్కలపల్లి ప్రాంతాల్లో ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు, ఎల్‌బీ నగర్, తిలక్ రోడ్, మోయిన్‌పుర, వరంగల్ ఆస్పత్రి లైన్ ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు, శాంతి నగర్, సెకండ్ బ్యాంక్ కాలనీ, గాయత్రికాలనీ, మార్కండేయ గుడి, 80 ఫీట్ రోడ్డు, భారతి డిగ్రీ కాలేజీ ఏరియా ప్రాంతాల్లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, రామన్నపేట, రఘునాథ కాలనీ, బీట్ బజార్, హంటర్ రోడ్డు ప్రాంతాల్లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నారు. ఈ మేరకు ఎలక్ట్రికల్, ఆపరేషన్ వరంగల్ డివిజనల్ ఇంజనీర్ శంకేషి మల్లికార్జున్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

నిట్‌లో సాంకేతిక సంబురం

ఉత్సాహంగా మొదలైన టెక్నోజియాన్

హనుమకొండ / కాజీపేట, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): వరంగల్ నిట్‌లో శుక్రవారం ప్రతిష్ఠాత్మక వార్షిక టెక్నికల్ ఫెస్ట్ టెక్నోజియాన్-2024 ఘనంగా ప్రారంభమైంది. నిట్ క్యాంపస్‌లోని అంబేడ్కర్ లర్నింగ్ సెంటర్‌లో నిట్ రీసెర్చ్, కన్సల్టెన్సీ డీన్ ప్రొఫెసర్ వి.టి సోమశేఖర్ టెక్నోజియాన్-2024ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టెక్నోజియాన్-2024 నిర్వహణకు సమర్థవంతమైన ప్రణాళికను రూపొందించినందుకు స్టూడెంట్ ఆర్గనైజింగ్ టీమ్‌ను అభినందించారు. టెక్నోజియాన్ విజయవంతం కావాలని ఆకాక్షించారు. టెక్నోజియాన్ వంటి టెక్నోఫెస్ట్‌లు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభాపాటవాలను వెలికియడంతో పాటు వారి పరస్పరం తమ అభిప్రాయాలను, ఆలోచనలను పంచుకునేందుకు వేదికగా నిలుస్తుందన్నారు. రానున్న రెండు రోజులు విద్యార్థులు నూతన సాంకేతిక అవిష్కరణలను ఆకళింపు చేసుకునేందుకు, సాంకేతిక విజ్ఞానాన్ని మరింత పెంపొందించేందుకు ఎంతగానో దోహదపడగలవన్నారు. స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ ప్రొఫెసర్ డి.శ్రీనివాసాచార్య, స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ హరిక్రిష్ణ, ఫ్యాకల్టీ అడ్వయిజర్ ప్రొఫెసర్ హరి ప్రసాద్‌రెడ్డి ఈ సందర్భంగా హాజరయ్యారు.

మూడురోజులపాటు..

ఈ టెక్నోజియాన్‌లో పాల్గొనేందుకు దేశంలోని వివిధ నిట్ కళాశాలల నుంచి వెయ్యి మందికిపైగా విద్యార్థులు హాజరయ్యారు. ఈనెల 21వ తేదీ వరకు మూడు రోజుల పాటు జరిగే టెక్నోజియాన్‌లో భాగంగా 40కిపైగా ఈవెంట్లను ప్రదర్శిస్తారు. ఇందులో గెలుపొందిన విద్యార్థులకు నగదు బహుమతులతో పాటు ప్రశంసాపత్రాలను అందచేస్తారు. వరంగల్ నిట్‌లో 2006 నుంచి క్రమం తప్పకుండా ప్రతీఏటా ఈ టెక్నికల్ ఫెస్ట్‌ను నిర్వహిస్తున్నారు. ప్రతీ సంవత్సరం కొత్త ఇతివృత్తంతో దీనిని జరపడం ఆనవాయితీ. ఈ సంవత్సరం ఇంజినియస్ థీమ్‌తో దీనిని నిర్వహిస్తున్నారు. అన్వేషణ, సృజనాత్మకత, సాంకేతిక పరివర్తన స్ఫూర్తికి ప్రతీకగా ఈ థీమ్‌ను ఎంచుకున్నారు. దీనికి అనుగుణంగా టెక్నోజియాన్‌లో నిర్వహించే ఈవెంట్లు, ఎగ్జిబిట్లు, చర్చలు, ప్రముఖుల ప్రసంగాలు ఉంటాయి.

చివరి నిమిషంలో మార్పు

వాస్తవానికి టెక్నోజియాన్-2024 ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ప్రఖ్యాత ఏరోస్పేస్, మిస్సైల్ సైంటిస్టు ప్రొఫెసర్ సుందరరాజన్ హాజరు కావలసి ఉంది. డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్‌కు చెందిన బ్రహ్మోస్, అగ్ని, పృథ్వీ, ఆకాశ్, నాగ్, త్రిశూల్ వంటి అత్యంత శక్తివంతమైన క్షిపణుల రూపకల్పన, ఉత్పత్తి, అభివృద్ధిలో కీలకభూమి పోషించిన సుందరరాజన్ రాకకోసం విద్యార్థులు ఎంతో ఆశగా ఎదురుచూశారు. ఆయనను కలవడానికి ఉత్సాహపడ్డారు. కానీ అకస్మాత్తుగా ఆయన తీవ్ర అనారోగ్యానికి గురికావడంతో ప్రారంభోత్స కార్యక్రమానికి హాజరుకాలేకపోయారు. దీంతో చివరి నిమిషంలో కార్యక్రమంలో మార్పు జరిగింది. ప్రొఫెసర్ సుందరరాజన్ స్థానంలో నిట్ రీసెర్చ్, కన్సల్టెన్సీ డీన్ ప్రొఫెసర్ వి.టి సోమశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై టెక్నోజియాన్‌ను ప్రారంభించారు.

ప్రముఖుల ప్రసంగాలు

టెక్నోజియాన్‌లో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, సాంకేతిక నిపుణులు విద్యార్థులకు మార్గదర్శనం నెరుపనున్నారు. శాస్త్రసాంకేతిక రంగాల్లో వచ్చిన మార్పులపై విద్యార్థులతో చర్చించనున్నారు. రెడ్‌బస్ సీఈవో ప్రకాశ్ సంగం, ఇస్రో శాస్త్రవేత్త టీఎన్ సురేష్‌కుమార్, ఇన్‌ఫ్లూయన్సర్ వంశీ కూరపాటి తదితరులు టెక్నోజియాన్‌కు హాజరవుతున్న ప్రముఖుల్లో ఉన్నారు. పలు సాంస్కృతిక ప్రదర్శనలు కూడా ఉన్నాయి.

40కిపైగా ఈవెంట్లు

ఈ ఫెస్ట్‌లో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ఇంజనీరింగ్ విద్యార్థులు తమ వినూత్న ఆలోచనలు, సామర్థ్యాలను, ప్రతిభను ప్రదర్శించేందుకు అవకాశం కల్పించడానికి 40కిపైగా టాప్ క్లాస్ ఈవెంట్లను నిర్వహిస్తారు. ఈ వెంట్లను తిలకించేందుకు నిట్ విద్యార్థులే కాకుండా బయట వివిధ ఇంజనీరింగ్ కళాశాలలు, పాఠశాలలకుచెందిన విద్యార్థులు కూడా పెద్దసంఖ్యలో హాజరుకానున్నారు. టెక్నోజియాన్ సందర్భంగా నిర్వహించే ఈవెంట్లలో జహాజ్, ఆర్‌సీ బగ్గీ, హోవర్ మానియా, విర్చువల్ రియాలిటీ, డీబగ్గింగ్ మానియా మొదలైనవి ఉన్నాయి. ఈ రెండురోజుల్లో మ్యాట్ ల్యాబ్, టీవర్క్స్ ద్వారా రాపిడ్ ప్రోటోటైపింగ్, సిమ్యూలింక్ మాస్టర్, ఇన్నోసెర్చ్ తదితరవాటిపై వర్క్‌షాపులు కూడా ఉంటాయి. నిట్‌లోని ప్రతీ డిపార్ట్‌మెంట్ వివిధ సాంకేతిక కార్యక్రమాలను, క్విజ్‌లను నిర్వహిస్తాయి. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన స్పర్థక్ బృందం వాహన ప్రదర్శన విశేషంగా ఆకట్టుకోనున్నది.

తొలి రోజు

తొలిరోజు ఈవెంట్లు మధ్యాహ్నం 2 గంటల నుంచి మొదలయ్యాయి. మెటాల్యూజన్, ప్లేజో పవర్ ఆర్కేడ్, రీసెర్చ్ నెక్సస్, బయో హాక్, లెర్న్ అండ్ ఎర్న్ ఎలక్ట్రిసిటీ, ఆటోమిఇన్‌సైట్, బీసీ ట్రేడింగ్ పిట్, బ్రెయిన్ గేమ్ పోస్టర్ గాలా, కెమ్ ఈ ఎక్స్‌టెంపోర్, ఆర్బిక్స్, ఆర్‌సీ బగ్గీ, పక్సెల్ టు పేపర్, ఇన్నోకెమ్, మోడల్ డెమాన్‌స్ట్రేషన్, మైండ్ గ్రిండ్, ఏసీ సెలస్టియల్ క్లీనప్, హెచ్‌బీఏన్ ఓరిగామి, ఎన్‌హెచ్ ఇన్నోవేట్, ఎస్‌డీసీ క్రాక్ దక్వైరీ ఆర్కాడేరియం, ఆర్‌సీ బోట్‌ఆర్కేడ్, రీసెర్చ్ ఓడిస్సీ ప్రింట్ యువర్ ప్రాజెక్టు తదితర వీటిలో ఉన్నాయి.


ఈవెంట్లు మధ్యాహ్నం 3గంటల నుంచి ప్రారంభమయ్యాయి. ఎనిమిది ఈవెంట్ల మొదటి రౌండ్‌ను టెక్నోజియాన్ ప్రారంభోత్సవానికి ముందు నిర్వహించారు.



విద్యుత్ వెలుగుల్లో దగద్దాయమానంగా వెలిగిపోతున్న నిట్ కళాశాల భవనం



టెక్నోజియాన్-2024 నిర్వహిస్తున్న విద్యార్థుల బృందం



పాఠశాల విద్యార్థులు రూపొందించిన డిటెక్టర్ ఎగ్జిబిట్లు

ఆకట్టుకుంటున్న ఈవెంట్లు, ఆవిష్కరణలు

ప్రతిభను చాటుతున్న విద్యార్థులు.. విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు

హనుమకొండ, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): టెక్నోజియాన్‌లో నిర్వహిస్తున్న ఈవెంట్లు విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఆలోచింపచేస్తున్నాయి. వీటిని తిలకించేందుకు విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరవుతున్నారు. వీటిలో మచ్చుకు కొన్ని..

ట్రేడింగ్ పిట్ :



స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ ప్రపంచం ఎలా ఉంటుందో విద్యార్థులకు అనుభవపూర్వకంగా తెలియచేయడం ఈ ఈవెంట్ ముఖ్య ఉద్దేశ్యం. ఇందులో పాల్గొనేవారు రియల్ టైమ్ (నిజ సమయం), స్టాక్ ట్రేడింగ్ సాదృశ్యాలలో పాల్గొంటారు. వీరు స్టాక్ మార్కెట్లలో రియల్ టైమ్‌లో పెట్టుబడులు పెట్టే అనుభూతిని ప్రత్యక్షంగా పొందుతారు. అనుభవాన్ని గడిస్తారు. స్టాక్ ట్రేడింగ్‌లో ఎక్కువ డబ్బు సంపాదించిన విద్యార్థులను విజేతలుగా ప్రకటిస్తారు.

ఆర్బిక్స్



ఉపగ్రహ ప్రయోగాలు, అంతరిక్ష వికిరణాల ద్వారా ఉత్పత్తయ్యే ఈ-వ్యర్థాల వల్ల పెరుగుతున్న సవాళ్లను పరిష్కరించడానికి కొన్ని క్షేత్రస్థాయిలో వినూత్నమైన రీతిలో విద్యార్థులు తమ ఆలోచనలు పంచుకునేందుకు వీలుకల్పించడం ఈ ఈవెంట్ లక్ష్యం. ఇందులో పాల్గొన్న విద్యార్థులు పర్యావరణ పరిరక్షణపై తమ ఆలోచనలను వివరించారు.

క్రాక్ ది క్వైరీ



క్రాక్ ది క్వైరీ అనేది ఎస్‌క్యూఎల్ కోడింగ్ పోటీ. ఇందులో పాల్గొనేవారు ఎస్‌క్యూఎల్‌ని ఉపయోగించి సవాళ్లను ఎదుర్కొంటారు.

ఇన్నోకెమ్



సుస్థిరమైన పర్యావరణను ప్రోత్సహించడానికి విద్యార్థులు తాము చేసిన పరిశోధనలను వివరించేందుకు వేదిక కల్పించడం ఈ ఈవెంట్ ప్రధాన ఉద్దేశ్యం. ఇందులో భాగంగా విద్యార్థులు సుస్థిర పర్యావరణంపై విద్యార్థులు వివిధ అంశాలను ప్రదర్శించారు.

హ్యాండ్ ఇన్ ప్రింట్

విద్యార్థులు తమ స్నేహితులతో గడిపిన క్షణాలను చిరకాలం జ్ఞాపకం ఉండే గుర్తులే హ్యాండ్ ఇన్ ప్రింట్ ఈవెంట్. ఒక రసాయనంలో తమ చేతులను ముంచి ఒక తెల్లని వస్త్రంపై అద్దితే ముద్రలు పడతాయి. వాటిని గుర్తుగా తమ వద్ద ఉంచుకోవచ్చు.

వీఆర్ గేమింగ్



ఇది ఒక విచిత్రమైన ఆట. మైదానంలోకి వెళ్లి క్రికెట్ ఆడడంలో పొందే అనుభూతిని కేవలం కళ్ళకు ప్రత్యేకంగా రూపొందించిన గ్లాస్‌లను పెట్టుకోవడం ద్వారా పొందవచ్చు. ఈ గ్రాస్‌లను ధరించి బ్యాట్‌తో బాల్‌ను కొడితే గ్రౌండ్‌లో నిజంగా ఆడినట్టే ఉంటుంది.

విద్యార్థులకు ప్రత్యేకంగా..



ఈ టెక్నోజియాన్‌లో నిట్ విద్యార్థులే కాకుండా పాఠశాల విద్యార్థులు సైతం తమ ప్రతిభను ప్రదర్శించేందుకు అవకాశం కల్పించారు. వివిధ పాఠశాలల విద్యార్థులు ఆయా సైన్స్‌ఫేయిర్లలో ప్రదర్శించిన తమ ఎగ్జిబిట్లను టక్నోజియాన్‌లో కూడా ప్రదర్శించేందుకు అవకాశం కల్పించారు. నిట్ విద్యార్థులతో పోటీ పడేలా వీరి ఎగ్జిబిట్లు ఉన్నాయి.

వివిధ సంఘాల ఆధ్వర్యంలో క్యాలెండర్‌ల ఆవిష్కరణ

మహబూబాబాద్ టౌన్, జనవరి 19 : విద్యార్థుల విద్యాభ్యున్నతికి ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి రామారావు సూచించారు. మానుకోటలోని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో శుక్రవారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్) నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతిలో ఉత్తమ ఫలితాల సాధనకు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జింజిరాల నాగరాజు, గుడిబోయిన గోపికృష్ణ, సోమ నర్సయచారి, నరహరి, బుచ్చయ్య హరిబాబు, సంతోష్, రాజు, రమేష్ పాల్గొన్నారు.

● గూడూరు : మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో పీఆర్టీయూ-టీఎస్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను విద్యాశాఖ మండల నోడల్ అధికారి చీర బిక్షపతి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ-టీఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఊక లక్ష్మయ్య, మండల వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు రవికుమార్, మంగీలాల్, సుజాత, నమల్వార్, భీముడు, పగడయ్య, వేణు, గోపీనాథ్, రవిచంద్ర, స్వామి, అనిల్, సంపత్, యాకూబ్, సునీత, కొండమ్మ పాల్గొన్నారు.



గూడూరులో పీఆర్టీయూ-టీఎస్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయ సంఘం నాయకులు

● డోర్నకల్ : మునిసిపల్ కేంద్రంలో యూపీఎస్ పాఠశాలలో పీఆర్టీయూ -టీఎస్ 2024 సంవత్సర క్యాలెండర్, డైరీని మునిసిపల్ చైర్మన్ వాంకుడోతు వీరన్న ఆవిష్కరించారు. మండల విద్యాశాఖ అధికారి పూల్‌చంద్, మండల పీఆర్టీయూ అధ్యక్షుడు వెంపటి సీతారాములు, పీజీ హెచ్ఎం లక్మా, రుక్మందన్‌రావు, వినోద్, శ్రీధర్, కృష్ణారెడ్డి, ప్రభుదాస్, రమేష్, కమల, నవీన్, అరుణ భాయ్, అంజుమ్‌సుల్తాన, దీపిక, శ్రీనివాస్, అప్పిరెడ్డి, రమేష్, బద్రినాథ్, ప్రదీప్ పాల్గొన్నారు.



మానుకోటలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్, డైరీని ఆవిష్కరిస్తున్న రామారావు

● పెద్దవంగర : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి టీఎస్‌యూటీఎఫ్ నిరంతరం కృషి చేస్తుందని ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఎర్ర వెంకన్న, మండల నాయకులు గుర్రం శేఖర్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) నూతన క్యాలెండర్, డైరీని నోడల్ హెచ్ఎం బుధరపు శ్రీనివాస్ ఆవిష్కరించారు. టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షుడు కోట జనార్ధన్, ప్రధాన కార్యదర్శి రమేష్, ప్రభాకర్, రాములు, రాజలింగం, సదయ్య, విజయ్, వెంకన్న షౌకత్‌అలీ, గౌరీ శంకర్, కవిరాజు, ప్రదీప్, రాజేష్ పాల్గొన్నారు.

● కొత్తగూడ : ఆదివాసీ (గిరిజన) ఉద్యోగుల సంక్షేమ మరియు సాంస్కృతిక సంఘం (ఏఈడబ్ల్యూసీఏ) ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆ సంఘం బాధ్యులు కొత్తగూడలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఈడబ్ల్యూసీఏ రాష్ట్ర బాధ్యులు దనసరి అంజయ్య, చుంచ సారయ్య, వట్టం సాయిలు, తోలెం దేవదాస్, ఈసం రాజమ్మ, యాప బ్రహ్మయ్య, మహబూబాబాద్, వరంగల్ జిల్లాల బాధ్యులు ఈసం నర్సింగరావు, సువర్ణపాక సమ్మయ్య, జెజ్జరి శివకృష్ణ, మొల్కం వీరాస్వామి, ఈసాల లక్ష్మయ్య పాల్గొన్నారు.

నేడు మానుకోటలో ఉద్యోగ మేళా

మహబూబాబాద్ టౌన్, జనవరి 19 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో శనివారం కలెక్టర్ ఆధ్వర్యంలో ఉదయం 9 గంటలకు ఇంటర్ ఎంపీసీ, ఎంఈసీ విద్యార్థులకు హెచ్‌సీఎల్ టెక్నాలజీ నేతృత్వంలో జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు ఇంటర్ విద్యాధికారి సమ్మెట సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేట్ కళాశాలల్లో 2023లో పూర్తి చేసుకున్న 2024లో పూర్తి చేసుకోబోతున్న ఎంపీసీ, ఎంఈసీలో 75 శాతం ఓవరాల్ గాను 60 శాతం మ్యాథమెటిక్స్‌లో పొందిన వారు అర్హులని చెప్పారు. అభ్యర్థులు పదో తరగతి మెమో, ఇంటర్మీడియట్-2023 పాస్ సర్టిఫికెట్, ఆధార్‌కార్డు జిరాక్స్‌లు, పాస్‌ఫొటో, ఆండ్రాయిడ్ మొబైల్‌తో జాబ్‌మేళాకు హాజరుకావాలన్నారు. ఇతర వివరాలకు హెచ్‌సీఎల్ ప్రతినిధి రమేష్ సెల్ : 83414 05102ను సంప్రదించాలని సూచించారు.

ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా నూతన కమిటీ

నెహ్రూసెంటర్, జనవరి 19 : లంబాడ హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) జిల్లా నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం రాష్ట్ర కోకన్వీనర్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి గుగులోతు భీమానాయక్ తెలిపారు. మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా మాలోతు సురేష్‌బాబునాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బానోత్ చందులాల్‌నాయక్, భూక్య రామ్మూర్తినాయక్, మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలుగా ధరంసోత్ స్వప్నబాయ్, జిల్లా కార్యదర్శిగా గుగులోతు రాంచంద్రునాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆంగోతు సుధాకర్, అధికార ప్రతినిధిగా తేజావత్ వినోద్‌నాయక్, సలహాదారులుగా బానోత్ రాందాస్‌నాయక్, యువజన విభాగం అధ్యక్షుడిగా బానోత్ రమేష్‌నాయక్, జిల్లా సహాయ కార్యదర్శిగా తేజావత్ రామ్మూర్తి, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడిగా అజ్మీర శ్రీనునాయక్, కార్యవర్గ సభ్యులుగా బానోత్ కిరణ్, బానోత్ చంద్రు, భూక్య శ్రీను, గుగులోతు మంగీలాల్, భూక్య మోహన్, కొర్ర మున్నాలను ఎన్నుకున్నారు.

ముగిసిన సామాజిక తనిఖీ ప్రజావేదిక

కురవి, జనవరి 19 : మండలంలో మూడ్రోజులుగా జరిగిన ఉపాధిహామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక శుక్రవారంతో ముగిసింది. మండలంలోని 48 గ్రామపంచాయతీల్లో దాదాపు రూ.21 కోట్లకు సంబంధించి జరిగిన పనులపై ఆడిట్ బృందం చేపట్టిన తనిఖీలపై కార్యదర్శులు, ఎఫ్ఏలు, టెక్నికల్ అసిస్టెంట్లను వివరణలు కోరి పలువురికి జరిమానాలు విధించారు. మొత్తంగా మండలంలో రూ.10 లక్షల వరకు తేడాలు గుర్తించి రికవరీలకు ఆదేశించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీఆర్‌డీవో శాంతకుమారి మాట్లాడుతూ ఉపాధిహామీలో చేసిన ప్రతీపని దగ్గర బోర్డులు ఏర్పాటు చేసి దానిని పరిరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుగులోతు పద్మావతి, ఎంపీడీవోలు సరస్వతి, దల్‌సింగ్ నాయక్, డీసీసీ యాకూబ్, ఎస్ఆర్‌పీ సురేందర్‌బాబు, ఏపీవో యాకాంబ్రం పాల్గొన్నారు.

చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయొద్దు

● మునిసిపల్ చైర్మన్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి



చెత్తను పరిశీలిస్తున్న రాంమోహన్‌రెడ్డి

మహబూబాబాద్ టౌన్, జనవరి 19 : రోడ్డువెంట చెత్తను ఎక్కడా పడితే అక్కడ వేయవద్దని, మునిసిపల్ వాహనాలు వచ్చిన సమయంలో అందులో వేయాలని చైర్మన్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి అన్నారు. శనిగపురం, బాబునాయక్ తండాలో రోడ్డు వెంట ఉన్నచెత్తను శుక్రవారం పరిశీలించారు. అనంతరం ఇటీవల మునిసిపల్ కౌన్సిల్‌లో చర్చకు వచ్చిన ప్రమోద్‌హోమ్స్ గ్రీన్‌ల్యాండ్‌ను పరిశీలించారు. అక్కడి నుంచి వరంగల్ రీజినల్ డైరెక్టర్ టౌన్ ప్లానింగ్ (ఆర్‌డీటీపీ)తో ఫోన్‌లో మాట్లాడారు. కమిషనర్ ప్రసన్నారాణి, టీపీవో నవీన్ కుమార్, వార్డు కౌన్సిలర్ బానోత్ హరిసింగ్ పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

● సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్

మహబూబాబాద్ టౌన్, జనవరి 19 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్, మతతత్వ విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16 జరుపతలపెట్టిన దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ పిలుపునిచ్చారు. మహబూబాబాద్ పెరుమాండ్ల జగన్నాథం భవన్‌లో కార్మిక, కర్షక ఐక్యత సదస్సును శుక్రవారం నిర్వహించారు. కేంద్రం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. రాష్ట్ర నాయకులు కాసు మాధవి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్, మండవ రాజన్న, అల్వాల వీరయ్య, నల్లపు సుధాకర్ పాల్గొన్నారు.

'చెకుముకి టాలెంట్ టెస్ట్' పోస్టర్ ఆవిష్కరణ

కేసముద్రం, జనవరి 19 : కల్వల జడ్పీహైస్కూల్లో శుక్రవారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వివిధ స్థాయిల్లో నిర్వహించే చెకుముకి టాలెంట్ టెస్ట్ పోస్టర్లు, కరపత్రాలను జేవీవీ అధ్యక్షుడు చిర్ర యాకాంతంగౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 23న మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో పాఠశాలస్థాయి, 27న కల్వల హైస్కూల్లో మండలస్థాయి, మానుకోటలో వచ్చేనెల 3న జిల్లాస్థాయి టెస్ట్‌లు ఉంటాయని తెలిపారు. ఇంగ్లీష్, తెలుగు మాధ్యమాల విభాగాల్లో 8 నుంచి టెన్త్ వరకు చదివే విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చన్నారు. హెచ్ఎం నరేందర్, జేవీవీ బాధ్యులు పాల్గొన్నారు.

'ఉమ్మడి జిల్లాలను జోన్‌లుగా చేయాలి'

మహబూబాబాద్ టౌన్, జనవరి 19 : ఉద్యోగుల పాలిట శాపంగా మారిన 317 జీవో పరిష్కారానికి రాష్ట్రంలో ఉమ్మడి జిల్లాలను జోన్‌లుగా ఏర్పాటు చేయాలని టీపీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ డిమాండ్ చేశారు. మహబూబాబాద్‌లో శుక్రవారం నిర్వహించిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆలస్యం చేయకుండా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్యోగ సంఘాలతో చర్చించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు.

మూడు డీఏలను వెంటనే చెల్లించాలి

మహబూబాబాద్ టౌన్, జనవరి 19 : రాష్ట్ర ప్రభుత్వం మూడే డీఏలను తక్షణమే చెల్లించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఆడిట్‌కమిటీ సభ్యుడు బి.హరినాయక్ డిమాండ్ చేశారు. మహబూబాబాద్ జడ్పీహెచ్ఎస్ బాలికల హైస్కూల్‌లో శుక్రవారం నిర్వహించిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. జి.సంజీవ, కె.శ్రీనివాస్, కె.భరత్‌కుమార్, పి.ప్రసాద్, జె. ప్రసాద్, జి. వెంకటేశ్వర్లు, జి.రాంజీ పాల్గొన్నారు.

టీజేఎస్ సదస్సును జయప్రదం చేయండి

● జిల్లా అధ్యక్షుడు డోలి సత్యనారాయణ



టీజేఎస్ రాష్ట్ర సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డోలి సత్యనారాయణ

మహబూబాబాద్ టౌన్, జనవరి19 : ఖైరతాబాద్‌లో ఈనెల 21న తెలంగాణ జనసమితి (టీజేఎస్) ఆధ్వర్యంలో 'విభజన హామీలు- కేంద్ర ప్రభుత్వం వివక్ష' అనే అంశంపై నిర్వహించే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడుడోలి సత్యనారాయణ పిలుపునిచ్చారు. మహబూబాబాద్ నలంద డిగ్రీ కళాశాలలో శుక్రవారం రాష్ట్ర సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నియంత పాలనను విముక్తి చేసిన ప్రజలకు జేజేలు పలుకుతూ ఆదివారం ఖైరతాబాద్‌లో కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై చూపిస్తున్న వివక్షతను ఎండగట్టేందుకు రాష్ట్రసదస్సును నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పిల్లి సుధాకర్, ఆరుద్ర పరమాత్మచారి, గౌస్‌పాషా, కృష్ణప్రసాద్, సాయి, రంజిత్, శంకర్, కృష్ణారావు, ప్రసాద్, రమేష్, రవిశంకర్, శేఖర్, రాజు, రవికుమార్, కె.ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే

తొర్రూరు, జనవరి 19 : నియోజకవర్గంలోని ప్రజా సమస్యల పరిష్కారం కోసం అన్ని విధాలుగా కృషి చేస్తామని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు. శుక్రవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని పార్టీ క్యాంపు కార్యాలయంలో గ్రామాల వారీగా జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రజాసమస్యలు తదితర అంశాలపై పార్టీ నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎంతో కష్టపడి తన విజయానికి సహకరించారని, గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి అన్ని విధాలుగా కృషి చేస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీలతోపాటు మరికొన్ని హామీలను అర్హులైన పేదలందరికి అందజేస్తామని, ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త పేదలకు సంక్షేమ పథకాలు అందేవిధంగా కృషి చేయాలన్నారు. తొర్రూరు మండలంలోని గుర్తూరు గ్రామంలో ఈ ప్రాంత నిరుద్యోగులను ఆదుకునేందుకు సొంత నిధులతో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నామని, యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తనపై నమ్మకంతో గెలిపించిన వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంచు సంతోష్, మేకల కుమార్, వైస్ ఎంపీపీ శ్యాం సుందర్ రెడ్డి, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

ప్రభుత్వ భూమి కబ్జా కేసులో నిందితుడికి జైలు

కూకట్‌పల్లి/జీడిమెట్ల, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ భూమిని కబ్జా చేయడంతో పాటు అమాయక ప్రజలకు అమ్మి మోసం చేయడంతో పాటు అడ్డుకోబోయిన ప్రభుత్వ అధికారుల విధులకు అడ్డుతగిలి, వారి పట్ల దురుసుగా ప్రవర్తించిన కేసులో ఓ నిందితుడ్ని దోషిగా నిర్ధారిస్తూ కూకట్‌పల్లిలోని 15వ ఏఎంఎం రంగారెడ్డి జిల్లా కోర్టు శుక్రవారం తీర్పు విడుదల చేసింది. పబ్లిక్ ప్రాసిక్యూటర్ హరికృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.

మహబూబాబాద్‌కు చెందిన ముందావర్ రమేష్‌నాయక్ (46) కుత్బుల్లాపూర్ పరిధి దేవేందర్‌నగర్ సమీపంలోని కట్టమైసమ్మ బస్తీలో నివాసముంటూ ప్రైవేటు వర్క్స్ చేస్తుంటాడు. ఇతను సులభంగా డబ్బు సంపాదించాలన్న దురాశతో గాజుల రామారంలో సర్వేనెంబర్ 329/1లోని ప్రభుత్వ భూమిని కబ్జా చేయడంతో పాటు అమాయక ప్రజలకు తప్పుడు నోటరీలు చేసి అమ్ముతూ మోసం చేస్తున్నాడు. సమాచారం అందుకొన్న రెవెన్యూ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని రమేష్‌నాయక్ ప్రభుత్వ స్థలంలో నిర్మించిన రెండుగదులను కూల్చివేశారు. ఈ క్రమంలో రమేష్‌నాయక్ అధికారుల విధులకు ఆటంకం కలిగించడంతోపాటు దురుసుగా ప్రవర్తించాడు. ఈ మేరకు స్థానిక తహసీల్దార్ 2019 మార్చి 11న జగద్గిరిగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొన్న పోలీసులు నిందితుడిపై 448,427,467,471,420,353 ఐపీసీ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి కోర్టుకు తరలించారు. కేసుకు సంబంధించి పోలీసులు దాఖలు చేసిన చార్జిషీట్ ఆధారంగా, సాక్షాధారాలను పరిశీలించిన న్యాయమూర్తి రుబీనా ఫాతిమా నిందితుడ్ని దోషిగా నిర్ధారిస్తూ తీర్పు ఇచ్చారు. ఆయా సెక్షన్లను బట్టి ఏడాది జైలు శిక్షతో పాటు రూ.3 వేలు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు విడుదల చేశారు.

డోర్నకల్ షురూ అయిన జైన మందిర ప్రారంభోత్సవాలు

డోర్నకల్,జనవరి 19 : డోర్నకల్ మునిసిపల్ కేంద్రంలో జైన మందిర ప్రారంభోత్సవ కార్యక్రమాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. తొలిరోజున అంకురారోహణ్, ఇంద్ర్‌ప్రతిష్ట కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జైనమతస్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈనెల 22 వరకు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. 22న జైన మందిరం ప్రారంభోత్సవం జరుగుతుందని జైనమతపెద్దలు మహేందర్‌జైన్, కిశోర్‌జైన్, పదం కుమార్‌జైన్, సుమీర్‌జైన్, అశోక్‌జైన్ తెలిపారు.

నిధుల దుర్వినియోగంపై విచారణ జరపాలి

డోర్నకల్, జనవరి 19 : మునిసిపాలిటీలో నాలుగేళ్లుగా అభివృద్ధి పనుల పేరిట అవినీతి జరిగిందని డోర్నకల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కాల సుమీర్‌చంద్‌జైన్ ఆరోపించారు. శుక్రవారం డోర్నకల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మునిసిపాలిటీలో రూ.కోటిన్నరకు పైగా కుంభకోణం జరిగిందన్నారు. దీనిని పాలక కౌన్సిలర్లే ఆరోపిస్తున్నారని, నిధుల దుర్వినియోగానికి పాల్పడిన ఘటన సమగ్ర విచారణ చేపట్టి బాధితులపై చట్టపరమైనచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఖాసీం, హరికృష్ణ, భాస్కర్, మున్నా పాల్గొన్నారు.

'గిరిజన రైతుల భూములను లాక్కోవద్దు'

మహబూబాబాద్ టౌన్, జనవరి19 : జిల్లా కేంద్రంలో హోంగార్డుల ఇళ్ల స్థలాల కోసం గిరిజన రైతుల భూములను లాక్కోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారని ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర నాయకుడు, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు బోడలక్ష్మణ్ నాయక్ ఆరోపించారు. ఈ మేరకు మహబూబాబాద్‌లో శుక్రవారం తహసీల్దార్ భగవాన్‌రెడ్డికి శుక్రవారం వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా హోంగార్డుల ఇళ్లస్థలాల కోసం భూములను కేటాయించడాన్ని ప్రజాస్వామికవాదులు ఖండించాలన్నారు. గిరిజన భూములను లాక్కోవడం మానుకోకపోతే భవిష్యత్‌లో పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

ముసలమ్మ జాతరకు నిధులు కేటాయించాలి

● మంత్రి కొండా సురేఖకు పూజారుల వినతి



మంత్రి సురేఖకు వినతిపత్రం ఇస్తున్న పూజారులు

కొత్తగూడ, జనవరి 19 : మండలంలోని శ్రీగుంజేడు ముసలమ్మ జాతర అభివృద్ధికి నిధులు కేటాయించాలని దేవాదాయ శాఖమంత్రి కొండా సురేఖకు మేడారంలో పూజారులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పూజారులుమాట్లాడుతూ జాతరలో భక్తులకు మౌళిక వసతులు కల్పించాలన్నారు. జాతర ప్రాంగణంలో సీసీ గచ్చు నిర్మాణం, స్నానఘట్టాల పనులు చేపట్టాలన్నారు. ముసలమ్మ గుట్ట చుట్టు కంచె నిర్మించాలన్నారు. పూజారులు తోలెం వెంకటేశ్వర్లు, తోలెం వెంకన్న, చిన్న నర్సయ్య, రాంబాబు, నవీన్‌కుమార్, కిరణ్ కుమార్, అనంతరావు పాల్గొన్నారు.

ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడిగా సురేష్

తొర్రూరు/తొర్రూరు రూరల్, జనవరి 19 : లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడిగా మాలోత్ సురేష్ బాబును ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర నాయకులు భీమానాయక్, హరినాయక్‌లు తెలిపారు. శుక్రవారం కురవిలో జరిగిన సమావేశంలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నామని తెలిపారు నూతన కమిటీ అధ్యక్షుడిగా మండలంలోని భోజ్యాతండాకు చెందిన మాలోత్ సురేష్‌ను అధ్యక్షుడిగా ఎంపిక చేశామన్నారు. గత పదేళ్లుగా వామపక్ష విద్యార్థి ఉద్యమాల్లో చురుకుగా పాల్గొంటూ గిరిజన హక్కుల కోసం నిరంతర ఉద్యమాలు చేస్తున్న సురేష్ సేవలను గుర్తించి ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జాతీయ నాయకులు బెల్లయ్యనాయక్, హరినాయక్, గుగులోత్ భీమానాయక్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు నవోదయ పాఠశాల ప్రవేశపరీక్ష

మహబూబాబాద్ టౌన్, జనవరి 19 : జిల్లాలో శనివారం జరిగే నవోదయ పాఠశాల ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు చేసినట్లు డీఈవో రామారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఐదు సెంటర్లలో ఏర్పాటు చేశామని వివరించారు. నేడు ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 1.30గంటల వరకు ఎంట్రెన్స్ జరుగుతుందని చెప్పారు. మహబూబాబాద్ పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో 248 మంది, అనంతారం తెలంగాణ మోడల్‌స్కూల్‌లో 248, మరిపెడ సెయింట్ ఆగస్టిన్ హైస్కూల్‌లో 168, మరిపెడలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో 168, గూడూరు జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో 292 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారని పేర్కొన్నారు. ఇతర వివరాలకు ఏసీజీఈ మందుల శ్రీరాములును సంప్రదించాలని కోరారు.

మరో ఆర్వోబీని మంజూరు చేయండి

● ఎమ్మెల్యే మురళీనాయక్



రైల్వే జీఎంకు వినతిపత్రాన్ని అందిస్తున్న భూక్య మురళీనాయక్

మహబూబాబాద్ టౌన్, జనవరి 19 : దినదినాభివృద్ధి చెంది జిల్లా కేంద్రంగా ఆవిష్కృతమైన మానుకోట పట్టణానికి మరో రైల్వే ఓవర్ బ్రిడ్జీ (ఆర్వోబీ)ని మంజూరు చేయాలని స్థానిక ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ విజ్ఞప్తి చేశారు.హైదరాబాద్ రైలు నిలయంలో శుక్రవారం దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్ రామకృష్ణకు వినతిపత్రాన్ని అందించారు. అనంతరం రైల్వే సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం పట్టణానికి దూరంగా ఉన్న ఆర్వోబీ గతంలో పెచ్చులూడి ప్రమాదకర స్థితికి చేరుకోగా, మరమ్మతులు చేశారని చెప్పారు. జిల్లా కేంద్రంలో వాహన రాకపోకలు పెరగడంతో మరో ఆర్వోబీ అవసరమని చెప్పారు. పట్టణంలోని రైల్వేగేట్‌పై నుంచి నిర్మించే విధంగా ఆర్వోబీని మంజూరు చేయాలని కోరారు. మునిసిపల్ మాజీ చైర్‌పర్సన్ భూక్య ఉమ పాల్గొన్నారు.

మార్కెట్‌కు మూడు రోజులు సెలవు

కేసముద్రం, జనవరి 19 : కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌కు ఈనెల 20 నుంచి 22 వరకు సెలవులు ఉన్నట్లు ప్రత్యేక హోదా కార్యదర్శి అమరలింగేశ్వర్‌రావు శుక్రవారం తెలిపారు. ఈ నెల 20, 21న శని, ఆది వారాంతపు సెలవులు, 22న వ్యాపారస్తుల కోరిక మేరకు అయోధ్యలో విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా సెలవులు ప్రకటించారు. రైతులు గమనించి తిరిగి తమ సరుకులను 23న మార్కెట్‌కు తీసుకురావాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

తొర్రూరు, జనవరి 19 : డివిజన్ పరిధిలోని వడ్డేకొత్తపల్లి 220 కేవీ సబ్‌స్టేషన్‌లో వార్షిక మరమ్మతుల నేపథ్యంలో విద్యుత్ సరఫరాకు శనివారం అంతరాయం కలుగుతుందని డివిజనల్ ఇంజనీర్ మధుసూదన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తొర్రూరు, పెద్దవంగర మండలాల పరిధిలో ఖానాపురం, చెర్లపాలెం, హరిపిరాల, పోచంపల్లి, మడూరు సబ్ స్టేషన్‌లలో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, వడ్డేకొత్తపల్లి పరిధిలో చిన్నవంగర, బొమ్మకల్ సబ్ స్టేషన్‌లలో మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నట్లువివరించారు. ఆయా మండలాల పరిధిలో ఉన్న విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

అనుమతులు లేని ఆస్పత్రులపై చర్యలు

● జిల్లా వైద్యాధికారి అంబరీష

తొర్రూరు, జనవరి 19: ప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ప్రైవేటు ఆస్పత్రులపై చర్యలు తప్పవని జిల్లా వైద్యాధికారి ఎ.అంబరీష అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని పలు ప్రైవేటు ఆస్పత్రులను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ఆస్పత్రుల నిర్వహణ, రికార్డుల మెయింటెనెన్స్‌పై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రైవేటు ఆస్పత్రుల నిర్వాహకులు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలన్నారు. పట్టణంలోని సురక్ష ఈఎన్‌టీ, వెన్నెల ఫిజియోథెరపీ, అమ్మ ఆస్పత్రి, శ్రీలక్ష్మి హోమియో క్లినిక్, శ్రీసత్యసాయి హోమియో వైద్యాలయం ఆస్పత్రులలో తనిఖీలు చేయడం జరిగిందని, అనుమతులను రెన్యువల్ చేయించుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చర్యలుంటాయన్నారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో మురళీధర్, డాక్టర్ మీరజ్, మహేందర్ రెడ్డి, సుధాకర్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ గురుకులాల్లో దరఖాస్తు చేసుకోవాలి

తొర్రూరు, జనవరి 19 : తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ వనజ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముస్లిం, క్రైస్తవులు, పార్శీలు, జైనులు, సిక్కులు, బౌద్ధులు, నాన్ మైనార్టీ, ఎస్సీ, ఎస్టీ, బీసీలు 5వ తరగతి నుంచి ఇంటర్ ప్రథమ సంవత్సరం వరకు అడ్మిషన్ తీసుకోవచ్చన్నారు. 5వ తరగతి, ఇంటర్ ప్రథమ సంవత్సరంలోముస్లింలకు అవకాశం ఉంటుందని, మిగతా తరగతులకు ఖాళీలు ఉంటే దరఖాస్తు చేసుకున్న వారికి సీట్లు కేటాయిస్తామన్నారు. మెరిట్ ఆధారంగా ఎంపికలు ఉంటాయని, నాన్ మైనారిటీ కోటాలో లక్కీడిప్ ద్వారా ఎంపిక చేస్తామన్నారు. మరిన్ని వివరాలకు 79950 57928 ఫోన్ నంబరులో సంప్రదించాలన్నారు.

రైలు నుంచి జారిపడి యువకుడు మృతి



గణేశ్ (ఫైల్)

మరిపెడ, జనవరి 19 : రైలు నుంచి జారి పడి మరిపెడ మునిసిపల్ కేంద్రం గ్యామాతండాకు చెందిన గుగులోత్ గణేశ్ (24) మృతి చెందినట్లు డోర్నకల్ జీఆర్‌పీ ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం. గురువారం నవజీవన్ ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణిస్తున్న గణేశ్ సిగ్నల్ కాలనీ సమీపంలోని 436/0 అప్‌లైన్ మైలురాయి వద్ద ట్రైన్ నుంచి జారిపడి తీవ్ర గాయాలకు గురయ్యాడు. 108 వాహనంలో ఖమ్మం తరలిస్తుండగా మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి భార్య, ఆర్నెళ్ల కుమారుడు, తల్లి ఉన్నారు. మృతుడి తండ్రి శ్రీను నెలరోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. నెల గడవక ముందే ఒకే కుటుంబానికి చెందిన మగదిక్కును కోల్పోయిన ఆ కుటుంబసభ్యులు గుండెలవిసేలా రోదిస్తున్నారు. గ్యామా తండాలో తీవ్ర విషాదం అలుముకుంది. జీఆర్‌పీ ఎస్సై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

బీఆర్ఎస్ ఎంపీటీసీలు కాంగ్రెస్‌లో చేరిక

గార్ల, జనవరి 19 : మాజీ ఎమ్మెల్యే హరిప్రియనాయక్ భర్త హరిసింగ్‌నాయక్ అనుసరిస్తున్న విధానాలు నచ్చకపోవడంతో బీఆర్ఎస్ ఎంపీటీసీలు పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేశారు. మండల పరిధిలోని చిన్న కిష్టాపురం బీఆర్ఎస్ ఎంపీటీసీ అలోత్ ఫరంగన్, పుల్లూరు ఎంపీటీసీ బానోత్ మంజుల బీఆర్ఎస్ మండల నాయకుడు మాలోత్ సురేష్ గత కొంత కాలంగా బీఆర్ఎస్ పార్టీలో అసమ్మతి రాగం వినిపిస్తూ.. పార్టీకి దూరంగా ఉంటున్నారు. ఈ మేరకు శుక్రవారం చిన్నకిష్టాపురంలో ఎమ్మెల్యే కనకయ్య సమక్షంలో 200 మంది తో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికి ఎమ్మెల్యే కోరం కనకయ్య కాంగ్రెస్ కండువాలు కప్పి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, కాంగ్రెస్ నాయకులు గుండా వెంకటరెడ్డి, దనియాకుల రామారావు, భూక్యా నాగేశ్వరరావు, హతీరాం నాయక్, జడ్పీటీసీ జాటోత్ ఝాన్సీరాణి, శేరిపురం ఎంపీటీసీ బట్టు నాగరాజు సుందర్‌కుమార్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

● వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలింపు



గాయపడిన లచ్చు

బయ్యారం, జనవరి 19 : రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడగా.. చికిత్స నిమిత్తం వరంగల్ తరలించారు. స్థానికులు, కుటుంబ సభ్యు లు తెలిపిన వివరాల ప్రకారం. జగ్నాతండాకు చెందిన గుగులోత్ లచ్చు బ్యాంకు పని నిమిత్తం ద్విచక్ర వాహనంపై గంధంపల్లిలోని ఎస్బీఐ బ్యాంకుకు బయ్యారం నుంచి బయలు దేరాడు. ఈ క్రమంలోనే ఇల్లందు నుంచి మహబూబాబాద్ వైపు వస్తున్న లారీడ్రైవర్ బ్యాంకు సమీపంలో ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని అదుపుతప్పి ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు లచ్చు తీవ్రంగా గాయపడగా, చికిత్స నిమిత్తం తొలుత మహబూబాబాద్ ఆస్పై వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. ప్రమాదంలో ద్విచక్ర వాహనం లారీ కింది భాగంలోకి దూసుకపోయింది. కాగా తలకు తీవ్రగాయమై రక్తస్రావం అవుతుండటంతో లచ్చు పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

ఆంధ్రజ్యోతి Classifieds

వార్డ్ బాయ్స్ & ఆయాలు కావలెను
★ వార్డ్ బాయ్స్ & ఆయాలు కావలెను. హన్మకొండ, కిషన్‌పుర, నయీమ్‌నగర్, హాస్పిటల్స్‌లో పని చేయుటకు. సం.ప్ర. సెల్ : 7702686277, 9346988559
AJW-7064

గుమాస్తాలు కావలెను
★ ఫర్నిచర్ షాపులో పని చేయుటకు గుమాస్తాలు కావలెను. జీతం : 10,000/- సం॥ పద్మావతి ఫర్నీచర్, అండర్ బ్రిడ్జ్ రోడ్, శివనగర్, వరంగల్. Cell : 9248032526
AJW-177909

WANTED
★ లగ్జరీ ఎంటర్‌ప్రైజెస్ ఫర్నీచర్ షాప్‌లో పనిచేయుటకు సేల్స్ గర్ల్స్, సేల్స్ బాయ్స్, సేల్స్ మార్కెటింగ్, కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. సంప్ర॥ 9347881523, 0870-2454889
AJW-154690

WANTED
★ పరకాలలోని మా ఇంట్లో ఇద్దరు పిల్లలను చూసుకుంటూ ఇంట్లో పనిచేసుకుంటూ ఇంట్లో ఉండే ఆయమ్మ కావలెను. ఉచిత భోజనం + వసతి సౌకర్యం కలదు. సంప్ర॥ 9849493190
AJW-13083

WANTED
★ ములుగు జిల్లా హెడ్‌క్వార్టర్ హోటల్‌లో పనిచేయుటకు Tea,Tiffin & Fast Food మాస్టర్ మరియు బార్లలో పని చేయుటకు వర్కర్స్ కావలెను భోజనం+వసతి. సెల్ : 9704353105, 8074911439
AJM:10562

LEASE / RENT
★ ఏషియన్ శ్రీదేవి మాల్ ప్రక్కన హన్మకొండలో మేయిన్ రోడ్‌కి సెకండ్ బిట్ 420 గ॥ స్థలములో Stilt+4 ఫ్లోర్స్ N/F హాస్పిటల్ బిల్డింగ్ కట్టించి కిరాయికి ఇవ్వబడును. ఆసక్తిగల డాక్టర్స్ సంప్ర॥ 9394599412
AJW-177907

CHANGE OF NAME
★ I, CHELAMALLA SHYAMSUNDAR, S/o. RAMASWAMY (Old Name), H.No. 5-9-113/2, Suryapet Road Maripeda, Mahabubabad, T.S. 506315, I have Changed my Name from CHELAMALLA SHYAMSUNDAR to CHALAMALLA SHYAM SUNDER, S/o. RAMASWAMY (New Name) for all future purposes.
AJW-154642

PLOT FOR SALE
★ HNK చైతన్యపురి కాలనీ, REC ముందు సిద్దార్థ రెసిడెన్సీ 5th ఫ్లోర్‌లో 3 BHK E/F గల ఫ్లాట్ అమ్మబడును. Cell : 9949544618, 9618719999
AJW-13084

LAND FOR SALE
★ పరకాల మండలంలోని అలియాబాద్ గ్రామంలో, నేషనల్ హైవేకు కేవలం 4 కి.మీ॥ దూరంలో గల 9 ఎకరాల వ్యవసాయ భూమి అమ్మబడును. సెల్ : 9849338817.
AJW-177856

HOUSE FOR SALE
★ ఉర్సు గుట్ట నుండి కాజీపేట్ వెళ్ళు 150 ఫీట్ల రోడ్ ప్రక్కన బట్టుపల్లి SR Prime School ఎదురుగా 2 & 3 BHK Independent Houses అమ్మకానికి కలవు. సంప్ర॥ 7660008666, 8309035091
AJW-27417

HOUSE FOR SALE
★ ములుగు రోడ్డు కాకతీయ కెనాల్ క్రాస్‌మూల గణపతి టెంపుల్ దగ్గర G+1 తో గల Independent Houses అమ్మకానికి కలవు. సంప్ర॥ 7660008666, 8309035091
AJW-27416

FLATS FOR SALE
★ KUDA కాలనీ 100 ఫీట్ల రోడ్‌కి SPR School దగ్గరలో Stilt Plus 5 ఫ్లోర్స్ అపార్ట్‌మెంట్‌లో 2 & 3 BHK Luxury Flats అమ్మకానికి కలవు. సంప్ర॥ 7660008666, 8309035091
AJW-27414

ఇల్లు అమ్మబడును
★ వరంగల్ నుండి ఖమ్మం రోడ్ శంభునిపేట్ గవిచర్ల క్రాస్ శేషాద్రి హిల్స్ 40 ఫీట్ల రోడ్ లేఔట్ ఫ్లాట్ E/F G+1 న్యూ కన్‌స్ట్రక్షన్ బిల్డింగ్ 4 B/R రెడీ to Occupy ఇల్లు అమ్మకం. సెల్ : 7036571599, 9666595369
AJW-27420

ల్యాండ్ అమ్మబడును
★ గీసుగొండ పోలీస్ స్టేషన్ గంగదేవిపల్లి పోవు దాంబర్ రోడ్‌కు 2వ బిట్ 30 ఫీట్ల రోడ్ ఆనుకొని ఉన్న 20 గుంటల భూమి అమ్మబడును. సంప్ర॥ 9908862995
AJW-177912

VRK వాటర్ ప్రూఫింగ్
★ స్లాబ్, బాత్ రూమ్స్, సైడ్ వాల్స్, ఓపెన్ టెర్రస్, ట్యాంక్ ఎటువంటి బిల్డింగ్ లీకేజీలైనా కెమికల్స్ టెక్నాలజీతో 10 సం. గ్యారంటీతో చేయబడును. సంప్ర॥ Ph:9059265114
AJH-1114

ప్రకటనల కొరకు సంప్రదించండి
హన్మకొండ 9985400013 8978510273 8341725534
వరంగల్ 9985406505 9985406150
జనగామ 9866431354
మహబూబాబాద్ 9849814336
భూపాలపల్లి 9985401232
తొర్రూర్ 9985408003
పరకాల 9985411677
నర్సంపేట 9985418040

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లైయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లైయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి